సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ - మద్దిరాల


మండలంలోని జి కొత్తపల్లిలో గురువారం జెడ్పీ నిధులు రూ. 9 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కన్నా సురాంభ వీరన్న ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొప్పిలి నర్సమ్మ రైతు కోఆర్డినేటర్ బొప్పిలి ఉప్పలయ్య గ్రామస్తులు సింగిరెడ్డి వెంకటరెడ్డి కల్లేపల్లి భాస్కర్ మేకల లింగయ్య సోమయ్య భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రహిత ప్రాంతం ప్రభుత్వ జూనియర్ కళాశాల

నవతెలంగాణ - భువనగిరి

జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొగాకు రహిత ప్రాంతంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. మల్లికార్జునరావు ప్రకటించారు. గురువారం ఆయన తన వైద్య సిబ్బంది డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్ ,డాక్టర్ వివేక్ ఇస్త్రారి ,బషీరుద్దీన్‌లతో కలిసి జూనియర్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన సీఓటీపీఏ చట్టం పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కాలేజీ చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ఉత్పత్తులు లేవని గమనించి జూనియర్ కాలేజీ ని పొగాకు ఉత్పత్తి రహిత ప్రాంతంగా ప్రకటించారు .

బుజ్జగింపుల పర్వం



ముఖం చాటేస్తున్న నేతలు

- తిరుగుబాటు ఎగరవేస్తున్న నాయకులు
- తలలు పట్టుకుంటున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

బీఆర్ఎస్ అభ్యర్థులను కేసీఆర్ ముందే ప్రకటించడంతో ఆ పార్టీలో అసమతి రాగం వేల్లు విరుస్తున్నది. టికెట్ కోసం చివరి వరకు ఆశించి బంగ పడ్డ నేతలు ఎన్నికల్లో సహకరించేది లేదంటూ బిష్మించి ఉన్నారు. అభ్యర్థిని మార్చాలని తమలో ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామని అభ్యర్థిని మార్చకపోతే సహకరించబోమని తేల్చి చెబుతున్నారు. కొన్ని చోట్ల తాము స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తామని ప్రకటించారు. మరి కొందరు పార్టీ మారెందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే తమ అనుచరులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించి కండువా మార్చుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్, దేవరకొండ, కోదాడ, నకిరేకల్, నల్గొండ, ఆలేరు నియోజకవర్గం అసమ్మతి తీవ్రంగా ఉన్నది. ఈ నియోజకవర్గం అసమ్మతిని బుజ్జగించేందుకు అధిష్టానం దృష్టి సారించింది. దూతలను పంపి బుజ్జగించేందుకు ప్రయత్నాలు చేస్తున్న అసమ్మతి నేతలు ముఖం చాటేస్తున్నారు.

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడంతో ఉమ్మడినల్లగొండ జిల్లాలో అసమ్మతి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. వాటిని చల్లార్చేందుకు ఎమ్మెల్యే అభ్యర్థులు బుజ్జగింపులు చేపడుతున్నారు.

కోదాడలో అసమ్మతి వర్గాన్ని కలవడానికి వెళ్లిన ఎమ్మెల్యే

కోదాడలో అసమ్మతి వర్గంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావును కలవడానికి ఆయన నివాసానికి గురువారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వెళ్లారు. కానీ చందర్‌రావు ఇంట్లో ఉండి కూడా ముఖం చాటేశారు. చాలాసేపు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వేచి చూశారు ఎంతకు రాకపోయేసరికి వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ విషయం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశ గా మారింది. ఇటీవల కెసిఆర్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు టిఆర్ఎస్ పార్టీ తరఫున రెండోసారి టికెట్ కేటాయించడంతో అసమ్మతి వర్గం బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బొల్లం మల్లయ్య అభ్యర్థిగా ఉంటే మేము ముకుమ్మడిగా రాజీనామా చేస్తామని విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుని వెళ్తామని చెప్పడంతో వారిని బుజ్జగించే పనిలో ఎమ్మెల్యే ఉన్నారని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు.

దేవరకొండలో... బీఆర్ఎస్ అసమ్మతి నాయకుడు టికెట్ ఆశిస్తున్న మున్సిపల్ మాజీ వడ్త్యా దేవేందర్ నాయక్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ వ్యతిరేకంగా నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేస్తూ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు తనకు టికెట్ ఇవ్వని పక్షంలో రవీంద్ర కుమార్ గెలుపుకు సహకరించేది లేదని కొంతమంది అసమ్మతి నేతలు హెచ్చరిస్తున్నారు సీఎం కేసీఆర్ టికెట్ పై పునరాలోచన చేయాలని కోరుతున్నారు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అనుచరులైన మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య లతోపాటు డిండి చందంపేట మండలాలు కొంతమంది నాయకులు వ్యతిరేకిస్తున్నారు ఎమ్మెల్యే వ్యతిరేకంగా అనుసరిస్తున్నప్పటికీ గుత్తా మాత్రం మౌనంగా ఉన్నారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నోముల భగత్‌కు అధిష్టానం సీటు కేటాయించడంలో ఆశావాహులు నిరుత్సాహంగా ఉన్నారు. అందులో భాగంగా పెద్దవూర మండలంలోని సాగరకు చెందిన కట్టెబోయిన అనిల్ కుమార్, నియోజకవర్గంలో ముందుగానే మేనిఫెస్టో తయారుచేసి ముందుగానే ప్రజలకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో నాగార్జున వర్గ టికెట్‌ను నోముల భగత్ కేటాయించడంతో అందరూ అవాక్కుకు గురయ్యారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి వర్గం వర్గంలో సభ్యులుగా ఉన్నటువంటి కట్టెబోయిన అనిల్ కుమార్, రంజిత్ కుమార్, కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ చంద్రశేఖర్ రెడ్డి వీళ్లంతా ముందుగానే తమకే సీటు కేటాయిస్తారని ఆశతో ఉండగా నిరాశ మిగిలింది. సీటు కేటాయించక పోవడం తో వీరంతా కలిసి ఒకచోట సమావేశం అయినట్లు సమా చారం. అందులో భాగంగానే ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా నోముల భగత్ ఓడించి ఇక్కడి నుంచి తరిమివేయాలని ఉద్దేశంతోటి వాళ్లు పని చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం వచ్చే సాధారణ ఎన్నికల్లో సాదాసీదాగా వ్యవహరించకుండా భగత్ ఓటమిని చూపించి దాని కోసం అందరు కృషి చేయాలని ఐక్యత రాగం వినిపిస్తున్నారు. బుసిరెడ్డి ఫౌండేషన్ పాండురంగారెడ్డి, కట్టెబోయిన అనిల్ కుమార్, రంజిత్ కుమార్ లకు సీటు రాకపోవటంతో వీరంతా వచ్చే ఎన్నికల్లో భగత్ ఓటమికి అందరు పనిచేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కట్టెబోయిన అనిల్ కుమార్ బిఎస్పి నుంచి, లేదా బిఆర్ఎస్ రెబల్గా బరిలో వుంటున్నట్లు సమాచారం.మన్నెం రంజిత్ యాదవ్, కూడ రేబల్ గా నామినేషన్ వేస్తున్నట్లు తెలుస్తుంది.అసమ్మతిని బుజ్జగించేందుకు జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి రంగంలో దిగినట్లు సమాచారం. ముందుగా నియోజవర్గంలో మంచిపట్టున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బాస్కర్ రావు ను దూతగా పంపించి రాజీ కుదురిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అప్పటికి రాజీకి కుదరకపోతే మంత్రి రంగంలో దిగి బుజ్జగించనున్నట్లు తెలుస్తుంది.

నకిరేకల్ నియోజకవర్గంలో టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇప్పటికే తమ అనుచరులతో సమావేశం జరిపి త్వరలోనే పార్టీ మారుతున్నట్లు ప్రకటించారు. ఏ పార్టీలో చేరాలనేది త్వరలో ప్రకటిస్తానని చెప్పారు. దీంతో ఆయన దాదాపు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని నియోజకవర్గంలో విస్తృత ప్రచారం జరుగుతుంది. కాగా వేముల వీరేశం పార్టీ మారకుండా ఉండేందుకు మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు సమాచారం. తన అనుచరడిగా పేరుందిన వేముల వీరేశంను పార్టీ మారకుండా చూడాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని ఇప్పటికే మంత్రి జగదీశ్వర్ రెడ్డి వేముల వీరేశం కు సూచించినట్లు తెలిసింది. పార్టీ మారితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని, వాటిలోనే ఉంటే మంచి భవిష్యత్తు చూపిస్తానని హామీ ఇచ్చినట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. ఎలాగైనా ఎమ్మెల్యేగా పోటీ చేస్తే గెలవాలని లక్ష్యంతో వేముల వీరేశం ఉన్నట్లు తెలుస్తుంది కాగా బుద్ధిగింపులు ఏ మేరకు ఫలిస్తాయో చూడాలి.

నల్గొండ నియోజకవర్గం లో మొదటి నుంచి టికెట్ ఆశిస్తూ బంగపడుతున్న మొదటి వారిలో చాడా కిషన్ రెడ్డి ముందుగా ఉన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఆయన ఒకరు కాగా మొదటి నుంచి టికెట్ ఆశిస్తూ నిరాశ చెందుతున్నారు ఈసారైనా టికెట్ వస్తుందని ఆశపడ్డ కిషన్ రెడ్డికి కేసీఆర్ మొండి చేయి చూపడంతో తన దారి తాను చూసుకోవాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇండిపెండెంట్ గా పోటీ చేయాలా లేదా ఇతర పార్టీలో కలిసి ఆ పార్టీ నుంచి పోటీ చేయాలా అనే విషయంపై ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. తన అనుచరులతో కలిసి వారి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ టికెట్ కోసం ఆశించి భంగపడ్డ మరో నేత పిల్లి రామరాజు యాదవ్. బీసీ వాదాన్ని తెరపై తీసుకువచ్చి ఆ సామాజిక వర్గం తరఫున తనకు టికెట్ ఇవ్వాలని చివరి రోజు వరకు విశ్వ ప్రయత్నాలు చేసి విఫలం చెందారు. టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటారని ఇప్పటికే ప్రకటించారు. వీరి ఇరువురిని బుజ్జగించాలని మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి సూచించినట్లు సమాచారం. రేపు మాపో వారిని భూపాల్ రెడ్డి నేరుగా కలవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అప్పటికి అసమతి నేతలు వినకపోతే మంత్రి జగదీశ్‌రెడ్డి నేరుగా రంగంలో దిగుతారని ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. ఎలాగైనా అందరూ ఒక దారిలో వస్తారని భూపాల్ రెడ్డి గెలుపునకు సాగకరిస్తారని ఆ పార్టీ శ్రేణులు చెపుతున్నారు.

ఆలేరు నియోజకవర్గంలో టికెట్ కోసం ఆశపడి మోత్కుపల్లి నరసింహులు చివరి వరకు ప్రయత్నాలు చేశారు. భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామని ఆశ చూపి కేసీఆర్ పార్టీలో చేర్చుకున్నాడని దళిత బంధు అమలులో తన సూచనలు సలహాలు పరిగణనలోకి తీసుకున్నాడని ఈ ఎన్నికల్లో ఎలాగైనా టికెట్ ఇస్తారని ఆశపడ్డ చివరికి నిరాశ మిగిలింది. మాటవరసకైనా టికెట్ కేటాయింపుపై తనతో చెప్పకపోవడంతో మోత్కుపల్లి నరసింహులు అసంతృప్తికి లోనైనట్లు సమాచారం. త్వరలోనే తన అనుచరులతో సమావేశం జరిపి వారి అభిప్రాయాలు మేరకు ఒక నిర్ణయానికి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కాగా మోత్కుపల్లిని బుజ్జగించేందుకు త్వరలోనే రాష్ట్ర నాయకులు రంగంలో దిగనున్నట్లు సమాచారం. ఆయన కూడా రాష్ట్ర నాయకులు ఎవరైనా ఒకరు తమతో మాట్లాడితే రాజీ పడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీ శ్రేణుల ద్వారా విశ్వసనీయ సమాచారం.



కోదాడలో వేనెపల్లిచందర్‌రావు ఇంట్లో వేయిట్ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోర్టు నోటీసు

గౌరవ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు,మిర్యాలగూడ

I.A.No.68/2016

IN

HMOP No.115/2013

మధ్యన:

తూటిపల్లి జ్యోతి భర్త: ధనుంజయ,వయస్సు: 45 సంవత్సరములు, వృత్తి: గృహిణి, నివాసం: వీరయ్యనగర్ వీధి, హాలియా పట్టణం, అనుముల మండలం, నల్లగొండ జిల్లా. ప్రస్తుత నివాసము: సరికొండ గ్రామము, మోతె మండలం,సూర్యాపేట జిల్లా.

....పిటీషనర్/రెస్పాండెంట్

ఎదురి

తూటిపల్లి ధనుంజయ తండ్రి:రాములు, వయస్సు:49 సంవత్సరములు, వృత్తి: వ్యాపారము,నివాసము: ఇంటి నెంబర్.5-224, వీరయ్యనగర్ వీధి,హాలియా పట్టణం, అనుముల మండలం, నల్లగొండ జిల్లా.

....రెస్పాండెంట్/పిటీషనర్

To,

తూటిపల్లి ధనుంజయ తండ్రి: రాములు, వయస్సు:49 సంవత్సరములు, వృత్తి: వ్యాపారము,నివాసము:ఇంటి నెంబర్.5-224, వీరయ్యనగర్ వీధి,హాలియా పట్టణం,అనుముల మండలం,నల్లగొండ జిల్లా.

పై కేసులో I.A.No.68/2016 నీవు రెస్పాండెంట్ అయి ఉన్నావు. సదరు పిటీషన్‌లో కోర్టువారు నీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికి, నీవు తీసుకోనందున లేక నీకు ముట్టనందున, సదరు ఈ పత్రికా ప్రకటన ద్వారా నీకు తెలుపుట ఏమనగా! సదరు పైన తెలిపిన పిటిషన్ నెంబర్. I.A.No.68/2016 నీ హాజరు నిమిత్తం తేది:01.09.2023 నాడు వాయిదా ఉన్నది. కావున తేది:01.09.2023 నాడు సదరు పై కోర్టువారి ముందు ఉదయం 10.30 గంటలకు నీవు స్వయంగా కాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరై పై పిటిషన్‌లో నీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపగలరు. లేని యెడల సదరు పై పిటీషన్ నీ పరోక్షమందు తీర్మానించబడునని నీకు ఇందుమూలముగా తెలుపనైనది.

(కోర్టువారి అనుమతితో)

పిటీషనర్ తరపు న్యాయవాది
సుదర్శనం రాంబాబు
అడ్వకేట్,మిర్యాలగూడ.
సెల్: 9948166139.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Nimma shetty Renuka, W/o. Srinivas, R/o. Pillalamarri Village of Surya pet Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of SHRIRAM FINANCE LTD., NAKREKAL towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Schedule-I: Vacant place to an extent of 173 Sq.Yards equivalent to 144.65 Sq.Meters in Sy.No. 330 R2 of Nakrekal Revenue Village situated at Block No.12, Santhosh Nagar Area, within the limits of Nakrekal Municipality, Nakrekal Mandal, Nalgonda District and bounded by:-
North: Vacant place of Kona Venkanna **South:** 40 Feet Way
East : 20 Feet Way
West : Cheruvu Shikam
Schedule II: Vacant place to an extent of 225 Sq.Yards equivalent to 188.12 Sq.Meters in Sy.No. 111/Aa6/2/2 of Vallala Revenue Village of Shaligouraram Mandal, Nalgonda District and bounded by:-
North: Others vacant place
South: 15 Feet Way
East: Vacant place of Kattaguri Nagaiah **West:** 30 Feet Way

M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road, Suryapet Dist.
Cell:9848198660.

అంతు పట్టని శిశు మరణాలు

- వైద్యుల నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు
- నల్లగొండ జీజీహెచ్‌లో మగ బిడ్డ మరణం
- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బాధిత బంధువుల ధర్నా



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పేదలకు ప్రభుత్వ ఆస్పత్రే దేవాలయం.. వైద్యులే దేవుళ్ళు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో మాత, శిశు మరణాలరేటు తగ్గింది. ఇది ఎవరో చెప్పిన మాటలు కాదు. సాక్షాత్తు రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు సభలు, సమావేశాలు, ప్రభుత్వాస్పత్రుల ప్రారంభోత్సవాల సందర్భాలలో ప్రతిసారి చెప్పే మాటలు ఇవి. అయితే ప్రభుత్వాస్పత్రుల బలోపేతానికి కృషి చేయడం మంచి నిర్ణయం అయినప్పటికీ అక్కడ పనిచేసే డాక్టర్లు, నర్సులు, సిబ్బందిపై పైఅధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా ఇష్టరితిగా వ్యవహరిస్తున్నారు. కేవలం వారి నిర్లక్ష్యం వల్ల తల్లిదండ్రులకు కడుపుకోత తప్పడం లేదు. నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి శిశు మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. అయినా అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని మాత, శిశువు కేంద్రంలో శిశు మరణాలకు అంతే లేకుండా పోయింది.



మరో తల్లికి కడుపుకోత...

నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాత, శిశు ఆరోగ్య కేంద్రంలో గురువారం మరో మగ బిడ్డ మరణించాడు. గత జూన్ నెలలో కవల జంట మృతి చెందగా నేడు మరో బిడ్డ మరణించాడు. విరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా కనగల్ మండలం రేగట్ల గ్రామానికి చెందిన నలపరాజు కళ్యాణి, మనోహర్ దంపతులు తల్లిదండ్రులు కాబోతున్నారని తెలిసి ఎంతో మురిసిపోయారు. పాపం ఆ ఆనందం ఆవిరై పోయింది. గర్భవతి అయిన కళ్యాణి ఏడవ నెల నుండి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటుంది. అయితే వైద్యులు ఆగస్టు 23న డెలివరీ డేట్ ఇచ్చారు. వైద్యులు సూచనల మేరకు ఆస్పత్రికి వచ్చి చెకప్ చేయించుకుంటుంది. కాగా డెలివరీ సమయం దగ్గర పడటంతో ఈనెల 21న మధ్యాహ్నం సమయంలో కళ్యాణి ఆస్పత్రిలో అడ్మిట్ అయింది. 22న పురిటి నొప్పులు రావడం ప్రారంభమయ్యాయి. తల్లి ఆరోగ్యంగా ఉంది. నార్మల్ డెలివరీ అవుతుందని వైద్యులు చెప్పారు. 23వ తేదీన పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కళ్యాణి తల్లిదండ్రులు, భర్త, చిన్న ఆపరేషన్ అయినా చేసి డెలివరీ చేయాలని వైద్యులను కోరగా ఏం చేయాలో మాకు తెలవదా? మీరు చెప్పాలా అంటూ సంబంధిత డాక్టరు, నర్సులు నిర్లక్ష్యంగా మాట్లాడారని, చివరకు గురువారం ఉదయం 6 గంటల వరకు కడుపులోని బిడ్డలో కదలికలు ఉన్నాయని, ఆ తర్వాత పిండం గట్టిపడుతుందని చెప్పినప్పటికీ చాలా సమయం తర్వాత స్కానింగ్ చేసి ఆ వెంటనే ఆపరేషన్ చేయాలని హడావుడిగా పెద్ద ఆపరేషన్ చేసి మరణించిన మగ బిడ్డను బయటకి తీసారన్నారని ఆరోపించారు. సంబంధిత డాక్టరు, నర్సుల నిర్లక్ష్యం కారణంగానే నేడు బిడ్డ మాకు దక్కలేదని కళ్యాణి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాగా ప్రస్తుతం కళ్యాణి ఆరోగ్య పరిస్థితి మెరుగుగానే ఉందని చికిత్స పొందుతుందని తెలిపారు.

పెత్తనం అంత నర్సులదే..

వైద్యాధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వల్ల జీజీహెచ్‌లో పని చేసే నర్సుల పెత్తనం ఎక్కువైందని పలువురు ఆరోపిస్తున్నారు. కళ్యాణి డెలివరీ విషయంలో ఇష్ట రితిగా మాట్లాడారని నొప్పులు మీరు తీస్తారా. ఏం చేయాలో మాకు తెలియదా.. మీరు చెబితేనే మేము చేయాలా.. అంటూ అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని ఆవేదన చెందారు.

జీజీహెచ్ ఎదుట ధర్నా...

సమయానికి డెలివరీ చేయకుండా నిర్లక్ష్యం వహించి బిడ్డ మరణానికి కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కళ్యాణి బంధువులు జీజీహెచ్ ఎదుటధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ తమ వద్దకు రావాలని, ట్రీట్మెంట్ చేసిన రిపోర్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ రిపోర్టులతో సహా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కాగా ధర్నా వద్దకు వచ్చిన జీజీహెచ్ సూపరింటెండెంట్ లచ్చునాయక్ వారితో నచ్చ చెప్పే ప్రయత్నం చేయగా వారు ఒప్పుకోలేదు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

కలెక్టర్ సారే బాగు చేయాలి...

జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ కర్ణన్ ప్రభుత్వ ఆస్పత్రిని బాగు చేయాలని పలువురు కోరుతున్నారు. జిల్లాకు వచ్చి రాగానే ప్రభుత్వాస్పత్రి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, అయితే వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకొని పేదలకు వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల వైద్యులు, సిబ్బంది ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని ఆలోచిస్తున్నారు. ఇప్పటికే రెండు మూడు సార్లు జీజీహెచ్‌ను సందర్శించిన కలెక్టర్ మరింత చొరవ తీసుకొని విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకొని ఆస్పత్రిని సరైన దారిలోకి తేవాలని కోరుతున్నారు.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Durgam Manisha, W/o. Kandukuri Radha krishna, R/o. Kondakindigudem Village of Kethepally Mandal** is proposing to mortgage his / her owned schedule property in faovur of SHRIRAM FINANCE LTD., NAKREKAL towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 4-273 (Assessment No. 956) to an extent of 180 Sq.Yards equivalent to 150.49 Sq.Meters having RCC Plinth Area 240 Sft situated at Mamidala Grampanchayat, Thippa rthy Mandal, Nalgonda District and bounded by:-
North: 10 Feet wide Road
South: Open place of Kandhula Kondaiah
East: 10 Feet wide Road
West: Open plot of Kandula Mutram @ Muthaiah

M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road, Suryapet Dist.
Cell:9848198660.

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE CUM SPL.JUDL. MAGISTRATE OF FIRST CLASS (FOR PROH. & EXCISE OFFENCES) AT NALGONDA

E.P.No.38 OF 2020

IN

O.S.No. 230 OF 2007

Between:

Vallapureddy Chandra Reddy
....Decree Holder/Plaintiff
AND
Vallapureddy Madhava Reddy & another
....Judgment Debtors/Defendants

NOTICE

To,
1. Vallapureddy Madhava Reddy S/o Jan Reddy, age 57 years,
2. Bairagoni Janaiah S/o Mallaiah, age 42 years.

Both are agriculturists and R/o Chinnaigudem village of Thipparthy Mandal, Nalgonda District.

Pleas take notice that, the above named Decree Holder/Plaintiff has been filed the above application for Execution Petition against you and the same is posted to 08.09.2023 for your appearance. Please you are attend before the above court on 08.09.2023 at 10.30 AM in person or through an advocate on the said date, failing which the matter will be decided in your absence on exparte.

// BY ORDER OF THE COURT//
MEDA MOHAN REDDY
B.Sc.L.L.B.
Advocate,Nalgonda.
Cell:9440696128.

Nalgonda
Date:24.08.2023.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Sri Komari Srinivas, S/o. Satyanarayana, R/o. Arvapally Village of Jajire ddygudem Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of SHRIRAM FINANCE LTD., NAKREKAL towa rds collateral security for obtaining loan. If anybody has got any obje ction or claim charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated doc uments in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Vacant place to an extent fo 217 Sq.Yards equivalent to 181.43 Sq.Meters in Sy.No. 297/Aa/3 of Jajireddygudem Revenue Village situated at Arvapally Grampan chayat, Jajireddygudem Mandal, Suryapet District and bounded by:-
North: Vacant place of Dasari Swaroopa **South:** Vacant place of Komari Srinivas **East:** 15 Feet Road **West:** Vacant place of Komari Prathap

M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road, Suryapet Dist.
Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Komari Swaroopa, W/o. Srinivas, R/o. Arvapally Village of Jaji reddy gudem Mandal** is proposing to mortgage his/her owned sche dule property in faovur of SHRI RAM FINANCE LTD., NAKREKAL towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may appro ach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Vacant place to an extent of 206.66 Sq.Yards equivalent to 172.79 Sq.Meters in Sy.No. 297/Aa/3 of Jajireddygudem Revenue Village situated at Arvapally Grampancha yat,Jajireddygudem Mandal, Surya pet District and bounded by:-
North: Vacant place of Ravula Dayakar **South:** Vacant place of Komari Srinivas **East:** 15 Feet Road **West:** Vacant place of Komari Prathap

M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road, Suryapet Dist.
Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Sri Gandu Ramachandraiah, S/o. Jeedaiah, R/o. Chandupatla (B) Village of Chivemla Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may appro ach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 5-47 (Assessment No. 574) to an extent of 266 Sq.Yards equivalent to 222.41 Sq.Meters having A.C. Sheet plinth area 588 Sft situated at Chandupatla (B) Grampancha yat,Chivemla Mandal, Suryapet District and bounded by :-
North: Grampanchayat Road
South: House of Kollu Biksham
East: Grampanchayat Road
West: House of Kollu Saidulu

M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road, Suryapet Dist.
Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are here by informed that one **Smt. Rupani Bhavani, W/o. Laxminarayana, R/o. Gayamvarigudem Village of Chivemla Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of Shriram Finance Ltd., Suryapet Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may appro ach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-52/1 (Assessment No. 254) to an extent of 244 Sq.Yards equivalent to 204.01 Sq.Meters having RCC plinth area 588 Sft situated at Gayamvarigudem Grampanchayat, Chivemla Mandal, Suryapet District and bounded by :-
North: House of Byram Saidulu
South: House of Rupani Uppalaiah **East:** 30 Feet Grampanchayat Road
West: Land of Rupani Venkataiah

M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road, Suryapet Dist.
Cell:9848198660.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Chandu patla Dhanamma, W/o. Dashara dha, R/o. Nakrekal Village and Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of SHRIRAM FINANCE LTD., NAKREKAL towards collate ral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Open Plot No.7 to an extent of 163.88 Sq.Yards equivalent to 137.02 Sq.Meters in Sy.No.110 A3/4 of Nakrekal Revenue Village situated at Block No.22, Babansa hebgudem Area,Nakrekal Village and Mandal, Nalgonda District and bounded by:-
North: Others Plots
South: 20 Feet wide Way
East: Plot No.6
West: Plot No.8

M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road, Suryapet Dist.
Cell:9848198660.



29 న గద్దర్, జహీర్ అలీఖాన్ సంస్మరణ సభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా సంఘాల అధ్వర్యంలో ఈనెల 29 న సాయంత్రం 5 గంటలకు అమర వీరుల స్తూపం వద్ద గద్దర్, జహీర్ అలీ ఖాన్ సంస్కరణ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, డాక్టర్ రాజు తెలిపారు. గురువారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఆధ్యక్షులు తాళ్ళ పల్లి రవి, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మలోత్ దశరథ్ నాయక్, రామయ్య, ఆర్టీసీ డిఎం పాల్, కళాకారుడు దారం మల్లేష్, ప్రతాప్, గణేష్, బిక్షమయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం పట్టణంలోని వివిధ వార్డులను సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం 42 వ వార్డులో 15 లక్షల రూపాయల వ్యయంతో వరద నీటి కాలువ (స్టామ్ వాటర్ డ్రైన్) పై స్లాబ్ వేసే పనులకు, ఐటీ హబ్ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం పానగల్ బైపాస్ రోడ్డు వద్ద వాటర్ డ్రైయిన్ పైప్ లైన్‌ను సందర్శించారు. బీట్ మార్కెట్ వద్ద ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, కమిషనర్ కేవీ.రమణాచారి, కౌన్సిలర్లు పబ్బు సందీప్, గోగుల శ్రీనివాస్, జె.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ దోమలు

- పట్టపగలే విజృంభిస్తున్న దోమలు
- ఆస్పత్రుల్లో రోజురోజుకూ పెరుగుతున్న వైరల్ ఫీవర్ కేసులు
- వార్డులకు ఫాగింగ్ మిషన్ కరువు
- హైదరాబాద్ నుండి నందికొండకు ఫాగింగ్ మిషన్
- ఫాగింగ్‌పై శ్రద్ధ చూపని మున్సిపల్ అధికారులు
- ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల వర్షాలు కురిసి తగ్గుముఖం పట్టడంతో ప్రస్తుతం దోమలు వృద్ధి చెందుతున్నాయి. పగటిపూట నుంచి రాత్రిళ్లు అనే తేడా లేకుండా దోమలు స్వైరవిహారం చేస్తూ ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి.మురుగు నీరు పక్కన ఉన్న కాలనీలు, మరికొన్ని ప్రాంతాల్లో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు నిండి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇప్పటికే వర్షాలు, వాతావరణ మా ర్పుల వల్ల ప్రజలు వైరల్



ఫీవర్, కళ్లకలకతో బాధపడుతూ ఆస్పత్రుల బాట పడుతున్నారు.

నండికొండలో ఫాగింగ్ మిషన్ కరువు

వర్షాలు తగ్గుముఖం పట్టడం నందికొండలో సాయంకాలం,మధ్యాహ్నం, రాత్రి అనే తేడా లేకుండా దోమలు విపరీతంగా పెరిగిపోవడటంతో ఒక్కటంటే ఒక్కటి ఫాగింగ్ మిషన్ లేకపోవడం మున్సిపాలిటీలో ఫాగింగ్ మిషన్ అవసరం అనే విషయాన్ని అధికారులు మరిచిపోవడం నందికొండ మున్సిపల్‌లో గత కొన్ని రోజులుగా దోమలు బీభత్సవం సృష్టిస్తున్నాయనే సమాచారం మేరకు కమిస్నర్ గత నాలుగు రోజులుగా హైదరాబాద్ నుండి ఫాగింగ్ మిషన్లను తెచ్చి ఫాగింగ్ చేయడం జరుగుతుంది. గతంలో వర్షాకాలం ప్రారంభమైందంటే చాలు దోమల నివారణకు అధికారులు, పాలకవర్గం చర్యలు చేపట్టేవారు. కానీ ఈ సంవత్సరం దోమలు విపరీతంగా పెరిగి స్థానికులకే కాకుండా బయటి నుండి వచ్చే వాహనదారులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు.

అస్తవ్యస్తంగా డ్రైయినేజీలు

నందికొండలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు.దానికి తోడు దోమలు విపరీతంగా పెరగటంతో ఫాగింగ్ చేయాల్సిన అధికారులు రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజలు దోమల ధాటికి తట్టుకోలేక అనేక ఇబ్బందులకు గురౌతున్నారు.

పొంచి ఉన్న వ్యాధులు

దోమల ద్వారా మలేరియా, డెంగీ, ఫైలేరియా, చికున్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా వ్యాధుల బారిన పడే అవకాశమున్నది. కొన్నిరోజులుగా వైరల్ ఫీవర్‌తో బాధపడుతూ ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది.

హైదరాబాద్ నుండి రెండు ఫాగింగ్ మిషన్లు...

వీరారెడ్డి (మున్సిపల్ కమిషనర్,నందికొండ)

రాత్రి,పగలు అనే తేడా లేకుండా నందికొండలో దోమలు బీభత్సం సృష్టిచడంతో నందికొండ మున్సిపాలిటీ లో ఫాగింగ్ మిషన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్న విషయం తెలుసుకున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ నుండి రెండు పాగింగ్ మిషన్లను తెప్పించుకొని గత నాలుగు రోజుల నుండి అన్ని వార్డులలో ఫాగింగ్ చేస్తున్నాం.

పునరావాస పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-మర్రిగూడ/చింతపల్లి

డిండి ఎత్తిపోతల పథకం లో బాగంగా నిర్మిస్తున్న శివన్నగూడ, క్రిష్ట రాయిని పల్లి రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు పునరావాస పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ మర్రిగూడ మండలంలోని శివన్నగూడ రిజర్వాయర్ నిర్వాసితుల అర్‌అండ్‌ఆర్ కాలనీ సందర్శించి మాట్లాడారు. శివన్నగూడ రిజర్వాయర్ వద్ద ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో ప్రాజెక్ట్ సామర్థ్యం గురించి తెలుసుకున్నారు. 11.96 టీఎంసీ నిల్వ సామర్థ్యంతో ఒక లక్ష 55 వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. శివన్నగూడ రిజర్వాయర్ నిర్వాసిత గ్రామాలైన నర్సిరెడ్డిగూడెం, వెంకేపల్లి తండా, వెంకే పల్లి, చర్లగూడెం ముంపు గ్రామాల ప్రజలను ఆర్అండ్ఆర్ కాలనీలో ఏర్పాట్లు ప్లాటింగ్ వేగవంతం చేయాలన్నారు. నర్సిరెడ్డిగూడెం వారికి చింతపల్లి మండలంలో అర్‌అండ్‌అర్ కాలనీలో ప్లాటింగ్ చేస్తున్నట్లు, వెంకేపల్లి తండా, వెంకే పల్లి, చర్లగూడెం వారికి మర్రిగూడ అంతం పేటలో అర్‌అండ్‌అర్ కాలనీ ఏర్పాటుకు 79 ఎకరాలు దేవాదాయ శాఖ భూమి సేకరణ చేస్తున్నట్లు, ఇందుకు సంబంధించిన భూమికి పీడీ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మితంగా తనిఖీ చేసి, వైద్య సదుపాయాలను తెలుసుకొని, రోగులకు అన్ని వేళలా మెరుగైన వైద్య సేవలందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఆర్‌డీఓ శ్రీరాములు, డిండి ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, ఈఈ రాములు, సూపరిండెంట్ శంకర్, మండల వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ

కిష్టరాయన్‌పల్లి ప్రాజెక్టు పనులను పరిశీలించిన కలెక్టర్

నాంపల్లి : డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం పరిధిలో నిర్మిస్తున్న కిష్టరాయన్‌పల్లి ప్రాజెక్టు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ గురువారం పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు రిజర్వాయర్ నిర్మాణం గురించి కలెక్టర్‌కు వివరిస్తూ 5.686 టీఎంసీ నిల్వ సామర్థ్యంతో ఒక లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. అటవీ క్లియరెన్స్ స్టేజ్ 1 లో వుందని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా పనులలో వేగం పెంచాలని కాంట్రాక్టర్‌కు, అధికారులకు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ముంపు గ్రామాల నిర్వాసితులకు సహాయ పునరావాస చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ యలమందయ్య, డీఈ జానునాయక్, దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, నాంపల్లి తహసీల్దార్ దేవసింగ్, నాంపల్లి సబ్ ఇన్స్‌పెక్టర్ లచ్చిరెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది శేఖర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, త్రినాధ్‌రెడ్డి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30కోట్లు మంజూరు

- నియోజకవర్గానికి 22 పల్లె దవఖానలు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రమావత్

రవీంద్ర కుమార్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30 కోట్లు, నియోజకవర్గంలో ఏడు మండలాలకు 22 పల్లె దవాఖానలు మంజూరైనట్లు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొత్త రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరడం వల్ల నిధులు మంజూరు చేస్తూ జీవో నెంబర్ 637 ద్వారా పట్టణానికి 30 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణంలో రోడ్ల నిర్మాణం, అండర్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టడం వల్ల పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు.నియోజకవర్గంలో 7 మండలాలలో 22 పల్లె దవాఖానలు, ఒక్కొక్క పల్లె దవఖాన నిర్మాణానికి రూ .20 లక్షలు చొప్పున రూ .4.40 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గంలో దేవరకొండ 5, కొండమల్లేపల్లి 5, దిండి మండలంలో 7 ,పిఏ పల్లి మండలంలో 2,ఉమ్మడి చందంపేట మండలానికి 3చొప్పున పల్లె దవఖానలు మంజూరైనట్లు తెలిపారు. 15రోజులో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్టంలోనే మొదటగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ దేవరకొండ



మున్సిపాలిటీలోనే నిర్మాణం చేపట్టామన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్ల వల్ల,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల పాడైన రోడ్ల మరమ్మతులకు రూ.50లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. దేవరకొండ మున్సిపాలిటీలో రూ.5 కోట్లతో ఎస్టీపి-1 పనులు, రూ.5కోట్లతో ఖిల్లాలో పార్కు పనులు జరుగుతున్నాయన్నారు. పట్టణ అభివృద్ధికి, నియోజకవర్గంలో పల్లె దవాఖనాలు నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌క ి,మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్ అలీ, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య, పొన్నబోయిన సైదులు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, మహమ్మద్ రైస్, తౌఫిక్ ఖాద్రీ, చిత్రం ప్రదీప్, పల్లెపు అశోక్, ఇలియస్, రాజియాసుల్తాన, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, గోసుల అనంతగిరి, అర్వపల్లి నర్సింహ, పొట్ట మధు, తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

'రాబోయే ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, టీడీపీ మిర్యాలగూడ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేటలో గల మిర్యాలగూడ ఫంక్షన్ హాల్ భవన సముదాయంలో టిడిపి నూతన కార్యాలయాన్ని బంటు వెంకటేశ్వర్లు ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న విషయాన్ని టీడీపీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని, జరగబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు నసీరోద్దీన్ బాబామండల కన్వీనర్ చిలకల వెంకన్న, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గంధం శ్రీనివాస్ రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మచ్చా సైదులు తదితరులు పాల్గొన్నారు.


అర్హులకు 'గృహలక్ష్మి' వర్తింపచేయాలని ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని సర్పంచ్ తక్కెలపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో అఖిలపక్ష నాయకులు ధర్నా చేపట్టి ఎమ్మెల్యే భాస్కర్‌రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఇంటి స్థలం కలిగిన నిజమైన నిరుపేద లబ్దిదారులకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని ఆయన కోరారు. లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, నాయకులు బట్టు వెంకన్న, నాగయ్య, వీరబాబు, కిరణ్, నాగరాజు, వెంకన్న, వెంకటాచారి, ఎస్కే.బాబు, నజీర్, సైదులు, బ్రహ్మచారి, నాగరాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

'విద్యా వ్యవస్థను పట్టించుకోని ప్రభుత్వాలు'

నవతెలంగాణ-కొండమల్లేపల్లి




తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను పట్టించుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయకులు అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని క్రాంతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మండల ఐదవ మహాసభ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న మండలానికి జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం నేటికీ చేయలేదన్నారు. దీంతో ఎంతోమంది పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్టంలో ఉన్న ప్రయివేట్ పాఠశాలలకు, కళాశాలలకు ప్రోత్సహిస్తుంది తప్ప ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 17 మందితో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.గోపి, రోహిత్, వికాస్, రాజేష్ స్వీటీ, మానస, సంధ్య, శివ, గణేష్, సాయి ,రాహుల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

- ప్రజలు ఏ మార్పు ఆశించారో ఆ మార్పు చేసి చూపిస్తున్నాం
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ కంచర్లను ప్రకటించిన నాటి నుండి వెల్లువలా ప్రజల నుండి మద్దతు వస్తూ పార్టీలో చేరికలు పెరిగాయి. పలు ప్రజా సంఘాలు, యాజమాన్యాలు, మేధావులు యువకులు, తమ మద్దతు తెలియజేస్తూన్నారు. ప్రయివేట్ పాఠశాలలు కళాశాల యాజమాన్యం తరఫున పలువురు కరస్పాండెంట్లు విచ్చేసి తమ మద్దతు తెలిపారు. పలు గ్రామాలు, వార్డుల నుండి వందల సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతూన్నారు. నల్లగొండ పట్టణంలోని 9వ వార్డు నుండి జిట్టా నగేష్, కూతటి రాములు ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీ నుండి 50 కుటుంబాలు, జంగాల కాలనీహనుమంతు పర్వతం ఆధ్వర్యంలో 25 కుటుంబాలు, నడ్డివారిగూడెం వింజమూరు నరసింహ మొండి కత్తి అశోక్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు, మొత్తం 100 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా పట్టణం 32 వార్డుకు సంబంధించి శ్రీ సాయి కాలనీ నుండి అక్కినేపల్లి గణేష్ నిమ్మల చందు ఆధ్వర్యంలో 50 కుటుంబాల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్లమాట్లాడుతూ గత ఎన్నికల్లో నల్లగొండ మార్పుకు సంబంధించి ప్రధానంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చమని, ప్రజలు ఏ మార్పు ఆశించి తనను గెలిపించారో కేసీఆర్ నాయకత్వంలో ఆ మార్పును చేసి చూపిస్తున్నామని పేర్కొన్నారు. పాత కొత్త వాళ్ళంతా కలిసి పార్టీ విజయం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్,9వ వార్డు ఇంచార్జ్ వజ్జే శ్రీనివాస్, రాంరెడ్డి, మల్లయ్య అలుగుబెల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కారించాలి

- దండంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ జిల్లా పరిషత్ ముందు నిర్వహించిన రిలే నిరాహార దీక్షల శిబిరం 60వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్కూల్ స్వీపర్లందరినీ రెగ్యులర్ చేయాలని, వారి సమస్యలనింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.యాదగిరి, సహాయ కార్యదర్శి మేడిగా నాగయ్య, స్వామి, బేగం లక్ష్మి, పార్వతమ్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్1 న వైశ్య గర్జన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆర్యవైశ్య కార్పొరేషన్ కమిషన్ ఏర్పాటుతో పాటు మరో 5 డిమాండ్ల సాధన కోసం అక్టోబర్1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వైశ్య గర్జన బహిరంగ సభ విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కాచం సత్యనారాయణ పిలుపునిచ్చారు. జనాభా దామాషా ప్రకారం వైశ్యులకు రాజకీయ వాటా దక్కే వరకు సమిష్టి పోరాటాలకు వైశ్యులు సిద్ధం కావాలని కోరుతూ గురువారం నార్కట్‌పల్లి వాసవీ భవన్‌లో నిర్వహించిన వైశ్యుల ఆత్మగౌరవం, హక్కుల సాధన చర్చా గోష్ఠికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్టంలోని అన్ని వర్గాల ప్రజలకు హక్కులు, సంక్షేమ పథకాలు దక్కుతున్నా ఆర్యవైశ్యులు మాత్రం నిర్లక్షానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైశ్యుల్లో చైతన్యాన్ని నింపి రాజ్యాధికారం దిశగా క్రియాశీలతను పెంపొందించేలా నిర్వహించే వైశ్య గర్జనను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతీ వైశ్యునిపై ఉందన్నారు. అనంతరం వైశ్య గర్జన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రేమ్‌గాంధీ, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దైవాధీనం, కొత్త రవి, బుక్కా ఈశ్వరయ్య, సరాబు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు అభ్యర్థిగా అవకాశం కల్పించండి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నం కైలాస నేత

నవతెలంగాణ-మునుగోడు



మలిదశ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేతగా తనదైన ముద్ర వేసుకున్న మునుగోడు మండలానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నం కైలాస్ నేత గురువారం మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు టికెట్ కోసం దరఖాస్తు చేసుకొని హైదరాబాదులోని గాంధీభవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మగాని మహేష్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కైలాస్ నేత మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సమాన న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో వందల కేసులతో జైలు జీవితాన్ని అనుభవించిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తమకు అధిష్టానం మునుగోడు టికెట్ అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ రాపోలు జయప్రకాష్, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల మల్లయ్యయాదవ్, బొల్లం ఎంకన్న, ఆరేళ్ల సైదులు ముదిరాజ్, జగన్ యాదవ్, ఎండీ.రజాక్ , కాటం వెంకన్నగౌడ్, మధు ప్రసాద్ చౌదరి, మిర్యాల విజయ్, నాగార్జునగౌడ్, ప్రసాద్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

- సబ్ స్టేషన్ ముందు కౌలు రైతుల ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండల వివిధ గ్రామాల కౌలు రైతులు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ మండలంలోని చింతపల్లి సబ్ స్టేషన్ వద్ద గురువారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని, పంటలను కాపాడాలని కౌలు రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు ఇవ్వకపోవడంతో నాటేసిన వరి పొలాలు ఎండి పోతున్నాయని ఆరోపించారు. నాటేయని వరి నారు మళ్లు పూర్తిగా ఎండిపోయాయని తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తేనే పంటలు చేతికి వస్తాయన్నారు. సిఎం కేసీఆర్, అధికారులు స్పందించి వెంటనే 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్పీ అపూర్వరావు ఆదేశానుసారం షీ టీమ్స్, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమాన్ని గురువారం డాన్ బోస్కో స్కూల్లో 500 మంది విద్యార్థినిలకు నల్లగొండ షీ టీం బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, 100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాలు, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, రోడ్ ప్రమాదాలు నివారణ, కుల వివక్ష, అంటరాని తనం, బాల్యవివాహాలు, 100 డయల్ ఆట, పాటల, స్కిచ్ ద్వారా పాఠశాల విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం జిల్లా ఇంచార్జీ సీఐ గోపి, పోలీస్ కళాబృందం, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

కేసీఆర్‌కు జన్మంత రుణపడి ఉంటా...

- చౌటుప్పల్ నుండి మునుగోడు వరకు 5 వందల కార్లతో భారీ ర్యాలీ
- లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు శ్రీకారం చుట్టిన సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన కేసీఆర్‌కు తను జీవితాంతం రుణపడి ఉంటానని మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు రూ.4 వేల 16 పెంచిన పింఛన్ పత్రాలను గురువారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌లో ఆయన లబ్దిదారులకు అందజేసి మాట్లాడారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, రైతు బీమా తదితరల పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా



నిలిచిందని పేర్కొన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాయ మాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోతే మళ్లీ మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ఆగిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు కర్నాటి స్వామియాదవ్, పల్లె కళ్యాణి రవికుమార్, మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీలు కర్నాటి వెంకటేశం, వీరమల్ల భానుమతి, బీఆర్ఎస్ మునుగోడు మండల అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, మునుగోడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వినతి


నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ కార్మికులు బడుగు బలహీన వర్గాల, దళిత సామాజిక వర్గానికి చెందిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరుతూ చండూరు మండల ఐఎన్‌టీయూసీ, పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో చండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఐ అరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారులందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు ఎండి.రఫీ, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్, పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భగత్‌కు పోటి చేసే అర్హత లేదు

- బీజేపీ రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



ఎమ్మెల్యే నోముల భగత్‌కు నాగార్జున సాగర్‌లో పోటీచేసే అర్హత లేదని బీజేపీ రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితరెడ్డి అన్నారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో హాలియలో ఆమె మాట్లాడారు. నాగర్జున సాగర్ నియోజక వర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. శాంతియుతంగా బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న క్రమంలో ఎమ్మెల్యే భగత్ తన అనుచరులతో తమపై దాడి చేయించారని ఆరోపించారు. ఈ దాడి ఎమ్మెల్యే భగత్ చేతకాని తనానికి నిదర్శనమన్నారు. సాగర్ నియోజక వర్గంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా పట్టి పట్టనట్లు ఎమ్మెల్యే వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. ఈ నియోజకవర్గంలో ఇంతవరకు ఒక్క కుటుంబానికి కూడా డబుల్ బెడ్రూం ఇండ్లు, కేటాయించలేదని, గృహ లక్ష్మీ పథకం కింద 5లక్షల రూపాయాలు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఉప ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చిన పాపాన పోలేదని విమర్శించారు. నియోజక వర్గంలో అనేక గ్రామాలలో రోడ్లు పాడైపోయాయి, అంతే కాకుండా డ్రైనేజీ సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంకా అనేక గ్రామంలో పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యం లేదు. బినామీల పేరు అక్రమ ఇసుక దందా చేస్తూ అధికార దుర్వినియోగాన్నికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. వచ్చే ఎన్నికలలో నాగార్జునా సాగర్ నియోజకవర్గంలో పోటీ చేసే అర్హత ఎమ్మెల్యే భగత్ కోల్పోయాడని వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు.

చంద్రయాన్ -3 విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ -నేరేడుచర్ల

ఇస్రో లాంచ్ చేసిన చంద్రయన్- 3 దిగ్విజయంగా జాబిలిని చేరి విక్రమ్ ల్యాండర్‌ను సురక్షితంగా చంద్రుని ఉపపరితలంపై దించిన సందర్భంగా ఈ విజయోత్సవాలను పురస్కరించుకొని స్థానిక ప్రగతి విద్యాలయం చెందిన విద్యార్థిని విద్యార్థులు గురువారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ కొప్పుల రంగారెడ్డి ప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ భారతదేశ వైపు చూసేలా ఇంతటి ఘన విజయాన్ని సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నల్లబండగూడెం చిమ్మిరియాల కూచిపూడి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను గురువారం పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మెన్ బుర్ర పుల్లారెడ్డి విద్యార్థులకు బ్యాగులను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బి వి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కొండా శైలజ, ఎంపీటీసీ సౌజన్య, గ్రంధాలయ చైర్మెన్ రహీమ్, రాధాకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగుల ఆత్మగౌరవం రెట్టింపు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఆర్ఎస్ హయాంలో వికలాంగుల ఆత్మగౌరవం మరింత రెట్టింపయిందని జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గ్రామసర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి వికలాంగులకు నాలుగు వేల పెన్షన్‌ను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మామిడి పరందాములు, పొదిల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, కట్ల నాగార్జున, షేక్ మస్తాన్, చిటేపు నారాయణరెడ్డి, షేక్ మెహబూబ్ అలి, ఇన్‌చార్జి బీపీఎం ఆంజనేయులు, షేక్ చాంద్, షేక్ ముజీప్ ఖాన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పక్షాల నాయకులతో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఎన్నికల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఓటర్ల నమోదు చివరి తేదీ, బీఎల్‌ఓలు రిజిస్టర్‌లో తమకు వచ్చిన ఫామ్స్ ఆరు, 7, 8 వివరాల నమోదు చేసి సంబంధిత సూపర్వైజర్లకు అందజేయాలన్నారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమం లో భాగంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ఓటర్ల దరఖాస్తు స్వీకరించి ఓట్లు నమోదు చేయాలన్నారు అక్టోబర్ 1 తేదీని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు ఓటర్ల జాబితాలో ఫోటోలు ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వికలాంగుల ఓటర్ల వివరాలు సేకరించాలన్నారు. రాజకీయ పక్షాల నాయకులు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గడువులోగా తెలియజేయాలన్నారు. ఓటర్లకు సమీప స్థలంలో ఉన్న పోలింగ్ బూతులు ఓట్లు వేసుకుని అవకాశం కల్పించాలని, అదేవిధంగా వికలాంగులకు, వృద్దులకు ఓట్లు వేసుకునే సౌకర్యాలను కల్పించాలని రాజకీయ పక్షాల నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం), బీఆర్ఎస్, టీడీపీ తదితర రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు.

'దయాకర్‌కు టికెట్ ఇస్తే రాజీనామాలు చేస్తాం'

నవతెలంగాణ-నాగారం

తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అద్దంకి దయాకర్‌కు హైకమాండ్ టికెట్ ఇస్తే మూకు ముమ్మడిగా రాజీనామాలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెపాక రవీందర్ మాదిగ తెలిపారు. మండల పరిధిలోని పసునూరు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్దంకి దయాకర్ ఎన్నికలలో బీఫామ్ తీసుకొని ఓటమి చెందగానే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా టీవీ ప్రోగ్రామ్లలో డిబేట్లో పాల్గొనడానికి మాత్రమే పనికి వస్తారని తెలిపారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అద్దంకి దయాకర్‌కు టికెట్ ఇవ్వకుండా వారి స్థానంలో ఎవరికి టికెట్ కేటాయించిన పార్టీ ఆదేశాల మేరకు వచ్చే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించడం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరి వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమటం శ్రీనివాస్, మల్లెపాక దుర్గయ్య, మల్లెపాక సుధాకర్, నరాల నాగయ్య, నరాల శ్రీను, కోడి బిక్షం, మల్లెపాక రామ లక్ష్మయ్య, నరాల గోపి, మామిడి చెన్నయ్య, మామిడి శ్రీనివాస్, మల్లెపాక బిక్షం, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

దాతల సాకారం మరువలేనిది

నవతెలంగాణ-చిలుకూరు

కనకదుర్గమ్మ గుడి నిర్మాణానికి అందించే దాతల సహాయ సహకారాలు మరువలేనివని నారాయణపురం గ్రామ సర్పంచ్ తమనబోయిన శంకర్ అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం గ్రామంలో కనకదుర్గమ్మ దేవాలయము నిర్మిస్తున్నందున కోదాడ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి పదివేల రూపాయలను కనకదుర్గమ్మ గుడికి విరాళంగా అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో కనకదుర్గమ్మ గుడి నిర్మాణం చేస్తున్న సందర్భంగా సహకరిస్తున్న దాతల సహాయ సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ధనమూర్తి వెంకటి, గురుమూర్తి, నరసింహారావు, పుల్లయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల భవనంపై నుండి పడిన విద్యార్థిని

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

నవతెలంగాణ-కోదాడరూరల్

కళాశాల భవనం మూడవ అంతస్తులపై నుండి బీటెక్ విద్యార్థిని పడి గాయాలు అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ పరిధిలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హాస్టల్ విద్యార్థిని ఈనెల 17వ తేదీన రాత్రి కళాశాల 3 వ అంతస్తు నుండి క్రిందపడి గాయాలు అయ్యాయి. విద్యార్థిని క్రిందపడి ఉండడంతో అటుగా వెళుతున్న సెక్యూరిటీ సిబ్బంది గమనించి విషయాన్ని కళాశాల యాజమాన్యానికి తెలియజేశారు. హుటాహుటిన విద్యార్థినిని పట్టణంలోని ప్రెయివేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రేమ వేధింపుల కారణమా? లేక ఇతర కారణాలు ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విషయం బయటకు రానీయకుండా చూస్తున్నారు. స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని యాజమాన్యం తెలుపుతున్నారు. కానీ ఇంతవరకు స్టేషన్‌లో కేసు నమోదు కాలేదు.

సంపద వనాల తనిఖీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దోసపహడ్, నాగులపహడ్ గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న సంపద వనాల పనులను గురువారం జెడ్పీ సీఈఓ సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంపద వనాలలో మొక్కలను పరిశీలించి స్థలాలను పరిశీలించారు. సంపద పెంచే మొక్కలను నాటి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వనాల వద్ద ఫెన్సింగ్, గేటు వెంటనే ఏర్పాటు చేసి గుంతలలో మొక్కలు నాటడం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఎస్‌ఎస్పీ ఏఈ పాండునాయక్, ఏపీవో రవి, ఈసీ ఏకస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగందర్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశాల మేరకే అభ్యర్థి ప్రకటన

నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకే కోదాడ అభ్యర్థి ప్రకటన ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును ఆయన పూర్తిస్థాయిలో వ్యతిరేకించారు. ప్రజలపై ప్రభుత్వాలు పన్నుల భారం మోపుతూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని విమర్శించారు. ప్రస్తుతం పంట పొలాలు ఎండిపోతున్న రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేకపోవడం శోచనీయమన్నారు. రాజకీయంగా తమ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలో పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తానన్నారు. ప్రస్తుతం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నానని, తప్పనిసరిగా తన సేవలను గుర్తించి పార్టీ కోదాడ అసెంబ్లీ టికెట్ తనకే కేటాయిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం మేరకే కోదాడ అభ్యర్థి ప్రకటన ఉంటుందని తెలిపారు.

పాఠశాలకు కంప్యూటర్, దుస్తుల పంపిణీ

నవ తెలంగాణ -నేరేడుచర్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మండలంలోని దిర్శించర్ల జెడ్పీహెచ్ఎస్‌లో జూనియర్ సహాయకులు,లయన్ సభ్యుడు నూకల కోటిరెడ్డి సౌజన్యంతో పాఠశాలకు రూ 30,000 విలువ కలిగిన కంప్యూటర్,15000విలువగల సివిల్ దుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, క్లబ్ అధ్యక్షుడు చల్లాప్రభాకర్ రెడ్డి,సభ్యులు ఎంజెఎఫ్ కట్టా శ్రీనివాసరెడ్డి, చిత్రం విశ్వనాథ్, ఉప్పల లక్ష్మారెడ్డి, శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని కట్టామాధవి ఉపాధ్యాయులు జి శ్రీదేవి, జె శ్రీనివాస్, ఎ అశోక్ కుమార్, ఎస్ విజయ్ కుమార్, ఎం యాదగిరి, ఎస్ కోటిరెడ్డి, ఎస్.కె సబియా, బి శంకర్ ,శబీనా పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధులు సారగుండ్ల వెంకులు

●ఆశయ సాధనకోసం కృషి చేయాలి

●సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సార గుండ్ల వెంకులు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆ పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంతటి విజయ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యంలతో కలిసి నాటి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. చనిపోయేంతవరకు నీతిగా, నిజాయితీగా జీవించారన్నారు. అనేక ఆటు పోట్లు వచ్చినప్పటికీ చివరి వరకు పార్టీలో కొనసాగుతూ సూర్యాపేట పట్టణంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోఎన్నో ఇబ్బందులు పెట్టినప్పటికీ మొక్కవోని ధైర్యంతో కృష్ణ టాకీస్ ఏరియాలో పార్టీని అగ్ర భాగాన నడపడంలో సార గుండ్ల వెంకులు చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు, వన్ టౌన్ కార్యదర్శి ఎల్గూరి గోవింద్, జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు,వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం .రాంబాబు, సీపీఐ(ఎం) నాయకులు వల్లపు దాసు సాయికుమార్, చెరుకు సత్యం, అర్వపల్లి లింగయ్య, మామిడి పుల్లయ్య,శశిరేఖ, గండమల్ల భాగ్యమ్మ,పిట్టల రాణి, ఎల్లమ్మ బిక్షావమ్మ, నాయకులు బోళ్ల సోమిరెడ్డి, సారగుండ్ల మాణిక్యమ్మ, కిషన్,రాజు, తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

●ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

●ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులతో గురువారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేయాల్సిన రూ.5177 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకపోవడంతో విద్యార్థుల అర్ధాకలితో అలమటిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం పై మూడు నెలలు అవుతున్న అనేక పాఠశాలలో యూనిఫార్మ్,పాఠ్యపుస్తకాలు అందజేయలేదన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు గురుకులాలకు కస్తూరిబాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులు కలెక్టర్ బయటకు రావాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో పోలీసులకు నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసుల చర్చల అనంతరం పదిమంది విద్యార్థి నాయకుల బృందం విద్యారంగ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బానోత్ వినోద్ కుమార్, తాళ్ల వినయ్, క్రాంతి కుమార్, వినయ్ మహేష్, రాకేష్, అనిల్, వెంకటేష్, శివ నవ్య శృతి, సౌజన్య, సంధ్య, భార్గవి పూజిత ప్రియాంక స్వాతి అనిత, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలుస్తా

●ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి మళ్లీ ఎమ్మెల్యేగా తాను గెలుస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సైదిరెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వచ్చిన సందర్భంగా గురువారం పట్టణంలో స్వాగతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్, హుజూర్‌నగర్ ప్రజల ఆశీర్వాదంతోనే తనకు టికెట్ వచ్చిందని, స్థానికుడిగా తనకు స్థానికంగా ఉన్న సమస్యలన్నీ కూడా అవగాహన ఉందన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైన్లు, మంచినీటి వసతులు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్‌రెడ్డికి 50 వేల ఓట్లు కూడా రావని ఆయన జోష్యం చెప్పారు. హుజూర్‌నగర్‌లో ప్రస్తుత ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవులు పైరవుల ధ్యాసే తప్ప అభివృద్ధిపై దృష్టి ఉండదన్నారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలంతా గెలుపొందుతారని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథరెడ్డి , కౌన్సిలర్ దొంగరి మంగమ్మ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆపరేషన్ చంద్రయాన్-3 టీమ్‌లో నేరేడుచర్ల వాసి

నవతెలంగాణ -నేరేడుచర్ల



బుధవారం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చంద్రయాన్- 3 విజయవంతంగా చంద్రుడి దక్షిణ ధ్రువం పై ప్రజ్ఞాన్ రోవర్‌ను దింపిన ఇస్రో శాస్త్రవేత్తల బృందంలో నేరేడుచర్లకు చెందిన సహకార సంఘం లో పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన వేనేపల్లి సత్యనారాయణ రావు లలిత దంపతుల కుమారుడు వేనేపల్లి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. శ్రవణ్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ లో లాంచ్ వెహికల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ స్పేస్ డెబ్రి స్టార్ట్ రాడార్ సిస్టం నెట్‌వర్క్ శాటిలైట్ డిజైనర్ గా పనిచేస్తూ ప్రమోషన్ పై బెంగళూరులోని ఇస్రో టెలి మెట్రి ట్రాకింగ్ కమాండ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. అంతరిక్ష పరిశోధనా సంస్థ లో 14 సంవత్సరముల అనుభవం కలదని బుధవారం ఇస్రో చేపట్టిన చంద్రయాన్- 3 లో ల్యాండింగ్ ఆపరేషన్ లో కీలక టీం లో మెంబర్ గా పని చేసినట్లు తెలిపారు. 2015 లో ఇస్రో ఎక్సెలెంట్ అవార్డు తోపాటు 2017లో యంగ్ సైంటిస్ట్ అవార్డును అందుకున్నట్లు శ్రవణ్ కుమార్ తెలియజేశారు. నేరేడుచర్ల లోని క్రాంతి పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి వరకు 9 10 తరగతులు కోదాడలోని కోదాడ పబ్లిక్ స్కూల్లో ఇంటర్మీడియట్ కోదాడ క్రాంతి కాలేజీలో బీటెక్ హైదరాబాదులోని జేఎన్టీయూలో విద్యను అభ్యసించి నట్లు తెలిపారు. చంద్రయాన్ -3 లో పాల్గొన్నందుకు తల్లిదండ్రులతోపాటు బంధుమిత్రులు నేరేడుచర్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గృహలక్ష్మి లబ్దిదారుల దరఖాస్తులను మాయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

దరఖాస్తులను మాయం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- చివ్వెంల

మండల వ్యాప్తంగా గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల దరఖాస్తులను మాయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కోసం మండల వ్యాప్తంగా 2287 దరఖాస్తులు వచ్చాయని అందులో కులాల వారీగా చూస్తే ఎస్సీల నుండి 593, ఎస్టీల నుండి 1053, బీసీల నుండి 529, మైనార్టీ నుండి63, వికలాంగుల నుండి9, ఇతరుల నుండి36 దరఖాస్తులు వచ్చాయని గతంలో తహిల్దార్ ప్రకటించారన్నారు. దరఖాస్తులను భద్రపరిచి అర్హులను ఎంపిక చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరించడం మూలంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాలలోకి పంచాయతీ కార్యదర్శులను పంపించి దరఖాస్తు చేసుకున్న పేదలను గుర్తించి వారికి గృహలక్ష్మి పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, మండల అధ్యక్షులు కొల్లూరు బాబు ఉన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ- తిరుమలగిరి

బీఆర్ఎస్ 60 శాతం మంది ఉన్న బడుగు బలహీన వర్గాలకు 23 సీట్లు కేటాయించినందుకు నిరసనగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, నాయకులు కొత్తగట్టు మల్లయ్య, అంబాటి మహేష్ గౌడ్, ఎల్సోజు చంటి చారి,కాసాని శ్యామ్ యాదవ్, వంగరి బ్రహ్మం, దేవులపల్లి గణేష్, శీలం ఉపేందర్ గౌడ్, సుంకరి కిరణ్, గూడూరు శ్రీనివాస్, ముద్దంగుల యాదగిరి, పాలబిందేల మహేష్, సోమయ్య, పులిగిల్ల యాదగిరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ- తుంగతుర్తి

గాలికుంటు వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా వేసే టీకాలను రైతులు పశువులకు వేయించాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఈ వ్యాధి సోకిన పశువులలో కాలి గిట్టల మధ్యన పగుళ్లు, నోటిలో పుండ్లు పడడం, బాగా నీరసించి పోవడం, పాల దిగుబడి తగ్గిపోవడం, పని సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుందన్నారు. 12 ఆవులకు 56 గేదెలకు మొత్తం 68 పశువులకు నట్టల టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ ,వెటర్నరీ అసిస్టెంట్ రవికుమార్, గోపాలమిత్ర శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -అర్వపల్లి

బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే పార్టీలోకి ప్రవేశిస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ అన్నారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్షంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం తిరుమలగిరిలో ఎమ్మెల్ నివాసంలో మండలం కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మత్స్య కార్మిక సొసైటీ చైర్మెన్ మామిడి రవి ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు మనుబోతుల నరేష్, నాయకులు నోముల వీరనర్సయ్య, కడెం వెంకటయ్య, కడెం శ్రీను, వాకిటి శ్రీను,బైరు నరేష్, ఈదుల అర్వపల్లి, బింగి సాయి, మామిడి లింగయ్య, పెరబోయిన వినయ్ వారితో పులిచెర్ల ప్రభాకర్ జిల్లా కిరణ్ కుమార్ ఉన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందజేయాలి

నవతెలంగాణ -అర్వపల్లి

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని వైస్ ఎంపీపీ మారిపోద్ది భవాని శ్రీనివాస్ అన్నారు. తిమ్మాపురం పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,విద్యార్థులకు, ఇలాంటి ఇబ్బంది కలవకుండా చూసుకోవాలనా రు. ప్రధానోపాధ్యాయులు ,ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేసి అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీర్ ఎ స్ రాష్ట్ర నాయకులు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మెన్‌మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వికలాంగులకు పెద్దన్న కేసీఆర్

నవతెలంగాణ- చివ్వేంల

సమాజంలో పోషణ కోసం ఇబ్బందులు పడుతున్న వికలాంగులకు పెద్దన్నగా కెసిఆర్ అండగా నిలిచారని తుల్జారావుపేట సర్పంచ్ దొంగరి కొటేశ్వర్ రావు అన్నారు. గురువారం మండలంలోని తుల్జారావు పేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పెంచిన పెన్షన్ వికలాంగులకు రూ.4016 నగదును గ్రామస్తులతో కలిసి సర్పంచ్ దొంగరి కోటేశ్వరరావు పోస్టుమాన్ ద్వారా పంపిణీ ప్రారంభించి మాట్లాడారు. సీఎం కెసిఆర్ ,విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా కిడ్నీ తొలగింపు

●ప్రాణాంతక క్యాన్సర్ సంబంధిత వ్యాధి నుండి బయటపడ్డ పేషంట్

●హెల్త్ పై హాస్పిటల్ ఘనత

నవ తెలంగాణ-సూర్యాపేట



పెద్ద పట్టణాల్లో, కార్పొరేటివ్ హాస్పిటల్స్ లలో మాత్రమే నిర్వహించే కిడ్నీకి సంబంధించిన రీనల్ సెల్ కారియోనోమ అనే వ్యాధికి సంబంధించిన ఆపరేషన్ ను గురువారం స్థానిక హెల్త్ పై హాస్పటల్లో దిగ్విజయంగా నిర్వహించారు.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా భీమారం గ్రామానికి చెందిన బండి పాపిరెడ్డి (54) గత రెండు సంవత్సరాల నుండి కిడ్నీ నొప్పి ఇబ్బంది తో పాటు మూత్రంలో రక్తం కూడా రావడం జరిగింది. వెంటనే హెల్త్ పై హాస్పిటల్ కి వచ్చి అవసరమైన పరీక్షలు చేయించుకోగా కిడ్నీలో గడ్డ ఉందని శస్త్ర చికిత్స చేసి కిడ్నీ తో సహా గడ్డను తొలగించడం ఒకటే మార్గమని హెల్త్‌పై హాస్పిటల్ ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ దీపక్ కుమార్ కుటుంబ సభ్యులకు తెలిపారు.వెంటనే సదరు వ్యాధికి సంబంధించి రాడికల్ నెఫ్రాక్టమీ ఆపరేషన్ ను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం అతను ఆరోగ్యం వున్నాడు.ఈ సందర్భంగా ఆపరేషన్ పూర్తి చేసుకున్న నాగిరెడ్డి మాట్లాడుతూ తనకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఒక రూపాయి ఖర్చు లేకుండా డాక్టర్ దీపక్ కుమార్ పర్యవేక్షణలో తనకు సర్జరీ చేసి ప్రాణాలు కాపాడటం జరిగిందని పేర్కొన్నారు. కిడ్నీ మీద ఉన్న 25 ఎంఎం ట్యూమర్ ని , కిడ్నీ తో సహా తొలగించడం జరిగిందన్నారు.అనంతరం హెల్త్ పై హాస్పిటల్ వ్యవస్థాపక చైర్మెన్‌మతకాల చలపతిరావు మాట్లాడుతూ ఇది ప్రాణాంతకమైన ప్రమాదకరమైన వ్యాధుల్లో ఒకటని రోగికి మెరుగైన నిరంతర వైద్యం అవసరం అని అన్నారు .అవన్నీ ఉన్నా కూడా ఒక్కోసారి ప్రాణాలు నిలపడం కోసం ఇటువంటి పేషెంట్స్ కు కష్టం కూడా రావచ్చుని తెలిపారు.సరైన సమయంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించడం వలన రోగుల జీవితాన్ని కాపాడవచ్చుని పేర్కొన్నారు.హెల్త్ పై హాస్పిటల్ వైద్య బృందం విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేయటం శుభపరిణామం అని తెలిపారు. ఆధునిక వైద్య విధానాలు, అత్యాధునిక వైద్య పరికరాలు కలిగిన హెల్త్ పై హాస్పిటల్ ఈ అరుదైన ఘనతను సాధించడం హాస్పిటల్ కి గర్వకారణం అన్నారు.ఇలాంటి అరుదైన కేసుల్లో సరైన సమయంలో సరైన వైద్యం అందించగలిగితే భవిష్యత్తులో క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధుల నుండి బయటపడే అవకాశం ఉంటుందని సూచించారు.

శ్రీలక్ష్మి ఫస్టిసైడ్ మందుల షాపు సీజ్

●60 లక్షల పైచిలుకు సరుకు స్వాధీనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని సాయిబాబా టాకీస్ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ ఫస్టిసైడ్ దుకాణం పై ఫిర్యాదులు రావడంతో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేసి దుకాణాన్ని సీజ్ చేశారు. సుమారు 50 లక్షలు పెస్టిసైడ్ మందుల డబ్బాలు షాపులో ఉన్నట్లు తెలిసింది. ఈ షాపులో అనధికారికంగా వివిధ కంపెనీల ఫెస్టిసైడ్ మందులను తక్కువ ధరలకు విక్రయిస్తున్నారని, పట్టణంలోని ఫెస్టిసైడ్ వ్యాపారులు వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీనిపై వ్యవసాయశాఖ అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహిస్తున్నారు. వీరికి సంబంధించింది రెండో దుకాణంపై కూడా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఈ షాపులో అమ్మకాలు చేసే పురుగుల మందులకు అనుమతి ఉన్నదా లేదా జీఎస్టీ చెల్లిస్తున్నారా లేదా ఇవన్నీ కూడా అనుమతి పొందిన కంపెనీల నుండి తయారైనయా కావా.. ఈ పురుగుల మందులు అమ్ముకోవడానికి కావలసిన అనుమతులు ఉన్నాయా లేవాఅనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ షాప్ యజమానిపై పోలీస్ కేసు నమోదు అయినట్లు సమాచారం.

రైతాంగానికి వరుసగా పద్దెనిమిది పంటలకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దే

●ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ -నేరేడుచర్ల



రైతాంగానికి వరుసగా 18పంటలకు సాగు నీరు అందించిన ఘనత కేసీఆర్ మాత్రమే అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైది రెడ్డి అన్నారు. మూడవసారి బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా గురువారం మండలంలోని చిల్లెపల్లి మూసీనది వద్ద గల గంగమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన బైక్ ర్యాలీలో మాట్లాడుతూ పట్టణ పరిధిలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి పది రోజుల్లో ఇండ్లు ఇస్తామన్నారు. కష్టమొచ్చిన ప్రతి ఒక్కరి కి కేరాఫ్ అడ్రస్ గా బీఆర్ఎస్ నిలిచిందన్నారు. ఏ పార్టీ అని చూడకుండా ప్రతి కుటుంబం లబ్ది పొందేలా పథకాలు ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. అలాంటి నాయకున్ని మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నారు. మున్సిపాలిటీకి రూ.25 కోట్ల నిధులు తీసుకొచ్చామని, ఆ నిధులతో నేరేడుచర్లను అందంగా తీర్చిదిద్దుతామన్నారు. సైదన్న గెలుపు తోటే హుజూర్నగర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి. అప్పిరెడ్డి, ఎంపీపీ లకుమల్ల జ్యోతి వైస్ ఎంపీపీ తాళ్లూరి.లక్ష్మీనారాయణ, చిల్లపల్లి పీఏసీఎస్ చైర్మెన్ అనంతు శ్రీను వాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొనతం సత్యనారాయణ రెడ్డి, కౌన్సిలర్లు అలక సరిత, భి. లలిత, నాగవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్‌కు తండు శ్రీనివాస్‌యాదవ్ దరఖాస్తు

నవ తెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నియోజకవర్గం నుంచి పార్టీ తరపున పోటీ చేసేందుకు తనకు అన్ని రకాలుగా అర్హత ఉందని, తనకు అవకాశం కల్పించాలని టీపీసీసీ ఓబీసీ సెల్ వైస్‌చైర్మెన్ తండు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్ ఆశిస్తూ ఆయన దరఖాస్తు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీకి ఒక సైనికుడిలా పని చేస్తున్నానని తెలిపారు. ఈసారి తప్పనిసరిగా బిసిలకు పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఆయన అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్,డీసీసీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుంటి సైదులు ముదిరాజ్,జిల్లా ఓబీసీ సీనియర్ నాయకులు పేర్ల యాదగిరి యాదవ్, మామిడి ప్రకాష్ ముదిరాజ్, సిద్ధి రాము యాదవ్, బషీర్, మల్లయ్య, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, నవీన్ నాయుడు, ఆంజనేయులు గౌడ్, అనూప్,నాగేంద్ర ప్రసాద్, ఆనంద్, సైదులు యాదవ్, సందీప్, శ్రవణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రిభువనగిరి
4
శుక్రవారం 25 ఆగస్టు 2023

ముగిసిన మోత్కూరు మార్కెట్ పాలకవర్గం పదవీకాలం



- జిల్లా మార్కెటింగ్ అధికారికి రిపోర్ట్ చేసిన మార్కెట్ కార్యదర్శి
- ఈ దఫా బీసీ మహిళకు చైర్మన్ పదవి రిజర్వ్
- కొత్త పాలకవర్గం నియామకంపై సస్పెన్స్

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం ఈనెల 15తో ముగిసింది. 2021 ఆగస్టు 16న మార్కెట్ పాలకవర్గాన్ని నియమించగా 2022 ఆగస్టు 15తో ఏడాది పదవీ కాలం ముగిసింది. దీంతో ఆ తర్వాత ఆరు నెలల చొప్పున రెండు పర్యాయాలు పదవీకాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. మార్కెట్ చైర్మన్‌గా కొణతం యాకూబ్ రెడ్డి (ఓసీ జనరల్ రిజర్వ్), వైస్ చైర్మన్‌గా మూగల శ్రీనివాస్, డైరెక్టర్లుగా పబ్బు జయమ్మ, కంచర్ల చలపతిరెడ్డి, వంగరి మల్లయ్య, గడ్డం దశరథ, కొంగరి మల్లయ్య, సోలిపురం లక్ష్మారెడ్డి, వ్యాపారుల నుంచి సోమ నర్సయ్య, సోమ వెంకటేశ్వర్లు పదవీ కాలం ఈనెల 15తో ముగియడంతో మరోమారు పదవీకాలాన్ని పొడిగించే అవకాశం లేకపోవడంతో మార్కెట్ కార్యదర్శి కె.ఉమామహేశ్వర్ రావు మార్కెటింగ్ శాఖ యాదాద్రి డీఎం సబితకు రిపోర్ట్ చేశారు. రిజర్వేషన్ల రొటేషన్ లో భాగంగా ఈ దఫా మార్కెట్ చైర్మన్ పదవీ బీసీ మహిళకు రిజర్వ్ కానుంది. మోత్కూరు మార్కెట్ పరిధిలో మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలు ఉన్నాయి. మోత్కూరు, అడ్డగూడూరు మండలాలు తుంగతుర్తి నియోజకవర్గం, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలు ఆలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్నాయి. 2014 నుంచి మార్కెట్ కమిటీల్లో తెలంగాణ ప్రభుత్వం రిజర్వేషన్లను అమల్లోకి తేవడంతో తొలుత ఎస్సీలకు చైర్మన్ పదవి రిజర్వ్ కావడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్ కుమార్‌అనుచరుడైన అడ్డగూడూరు మండలానికి చెందిన చిప్పలపల్లి మహేందర్ నాథ్ కు అవకాశం లభించగా, ఆ తర్వాత ఎస్టీలకు రిజర్వ్ కావడంతో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అనుచరుని సతీమణి ఆత్మకూరు(ఎం) మండలం తుక్కాపురంకు చెందిన వనం స్వాతికి అవకాశం లభించగా, వైస్ చైర్మన్ గా మోత్కూరుకు చెందిన కొణతం యాకూబ్ రెడ్డి నియమితులయ్యారు. గత టర్మ్ ఓసీ జనరల్ రిజర్వ్ కావడంతో ఉద్యమ నాయకుడైన యాకూబ్ రెడ్డికి ఎమ్మెల్యే కిశోర్ కుమార్ అవకాశం కల్పించారు. వైస్ చైర్మన్ గా గుండాల మండలానికి చెందిన మూగల శ్రీనివాస్ ను నియమించారు. ఈ దఫా బీసీ మహిళకు రిజర్వ్ కానుండటంతో గుండాల మండలానికి చెందిన నాయకురాళ్లకు చైర్మన్ పదవి దక్కేఅవకాశాలున్నాయి. తుంగతుర్తి, ఆలేరు ఎమ్మెల్యేల పరస్పర అవగాహనతో పాలకవర్గాన్నినియమించనుండటంతో వారి ఆశీస్సులు ఉన్నవారికే మార్కెట్ కమిటీలో పదవులు దక్కనున్నాయి. మరో రెండు మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో కొత్త పాలకవర్గం నియామకంపై సస్పెన్స్ నెలకొంది.

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

సెప్టెంబర్ 4,5, తేదీల్లో నల్లగొండలోని పద్మశాలి భవన్‌లో జరిగే చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సుపిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో గురువారం మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేసి ఆయన మాట్లాడుతూ చేనేత పై జీఎస్టీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గట్టు రాజు, కార్యదర్శి మెరుగు శ్రీదర్, కందగట్ల శ్రీనివాస్ చింతకింది గిరి ప్రసాద్, చింతకింది వేణుగోపాల్, వెంగల దాసు, కటకం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -వలిగొండ

ప్రభుత్వ పథకాలలో పారదర్శకత పాటించి వాస్తవ లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశం గోకారం శాఖ కార్యదర్శి కవిడే సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత బంధు ,బీసీలకు ఆర్థిక తోడ్పాటు, గృహలక్ష్మి పథకాల్లో పారదర్శకత పాటించకపోవడం వల్ల అధికార పార్టీ కార్యకర్తలకే ఈ పథకాలు అందే పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రభుత్వం వెనుకబడిన బీసీ తరగతులకు లక్ష రూపాయల ఆర్థిక సహకారాన్ని అందజేస్తామని చెప్పి అమలు చేసే విషయంలో పూర్తిగా వైఫల్యం



చెందిందని విమర్శించారు. తేదీలను ప్రకటించడం తప్ప ఈ పథకం వెనుకబడిన బీసీ తరగతులకు నేటి వరకు అందలేదన్నారు. అదేవిధంగా దళిత బంధు పథకం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పథకంగా మార్చవద్దని అర్హులైన దళితులందరికీ రాజకీయాలతో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకున్న వాస్తవ లబ్ధిదారులకు గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని వారికి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులతో పాటు సర్పంచులు తిరుగుతూ సర్వేలు చేస్తున్నారని వాటిని మానుకొని పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ధరల పెరుగుదల,నిరుద్యోగం, అనేక సమస్యలపై గ్రామాల్లో నిరసనలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, శాఖ కార్యదర్శులు బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం, గర్దాసు నరసింహ, దయ్యాల సత్య రాములు, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, చేగురి నగేష్,కొంతం తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు

అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ- భువనగిరి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల ముసాయిత జాబితా పోలింగ్ కేంద్రాలు సిబ్బందికి శిక్షణ లాంటి వేగవంతం చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో పూర్తిగా ఉన్న భువనగిరి నియోజకవర్గం ఆలేరు నియోజకవర్గం పోలింగ్ కేంద్రాలను ప్రకటించారు. ఓటర్ల నమోదు అక్టోబర్ 19 వరకు ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఫొటో నమోదు కోసం మార్పుల కోసం ఫారం 6 7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబర్ ఒకటవ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందవచ్చు. 80 ఏండ్లు నిండిన వారికి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఇంటి వద్దనే ఓటు వేసి సౌకర్యం కల్పించారు. జిల్లాలో గతంలో 91 శాతం పోలింగ్ నమోదు జరిగింది. ప్రస్తుతం మరింత ఎక్కువ చేసేందుకు అధికారులు తమ సిబ్బంది ద్వారా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాలు

జిల్లాలో భువనగిరి నియోజకవర్గం -94, ఆలేరు నియోజకవర్గం - 97 లో ఉన్నాయి. భువనగిరి నియోజకవర్గం లో గతంలో 254 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 257 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో 12 పోలింగ్ కేంద్రాల లొకేషన్ల మార్పు, 13 లొకేషన్ ల పేరు మార్పులు చేశారు .అదనంగా 3 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు . ఆలేరు నియోజకవర్గంలో గతంలో 307 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 309 పోలింగ్ కేంద్రాలను ప్రకటించారు 9 పోలింగ్ కేంద్రాల లోకేషన్లు మార్పు చేయగా 39 లొకేషన్ ల పేరు మార్పులు చేశారు అదనంగా రెండు నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

అభివృద్ధి నిరంతరం కొనసాగుతుంది

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట

నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని భోగారం, నిధాన్ పల్లి ఇంద్రపాలనగరం గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. బోగారం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు, రూ. 23 లక్షల వ్యయంతో చేపట్టనున్న బోగారం - నిధాన్ పల్లి మట్టి రోడ్డు మరమ్మతుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నిధాన్‌పల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న పలు సీసీ రోడ్లు, డ్రెయినేజీ రూ. 10 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ అదనపు గదుల నిర్మాణ పనులకు, ఇంద్రపాలనగరం గ్రామంలో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సీసీ రోడ్లు, డ్రైనేజీ, రూ. 15 లక్షలతో నిర్మించనున్న గౌడ సంఘం భవన నిర్మాణ ,రూ. 15 లక్షలతో నిర్మించనున్న రజక సంఘం భవన నిర్మాణ, రూ.15 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు అంతటి పద్మ రమేష్ గౌడ్, గుత్తా నరసింహారెడ్డి, కాటేపల్లి సిద్ధమ్మ యాదయ్య, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, కోళ్ల స్వామి, ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్, నాయకులు కడారి స్వామి, బందెల రాములు, మందడి సాగర్ రెడ్డి, పున్న వెంకటేష్, పోతరాజు సాయి, మంటి లింగస్వామి, రామిణి రమేష్, ఎండీ ఇనాయత్ బెగ్, బొడ్డు అల్లయ్య జాడ సంతోష్, ఆవుల శ్రీధర్, ఆవుల నరేందర్, నారపాక లక్ష్మణ్, వర్కల మొగులయ్య, కొండ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు పంపిణీ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -రామన్నపేట

భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్ళు పంపిణీ చేసి, పెండింగ్ క్లెయిమ్ లను పంపిణీ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేషం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని సహాయ లేబర్ అదికారి కార్యాలయం ముందు దర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలో భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇస్తామని కార్మిక శాఖ మంత్రి మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశా రు. సంవత్సరం దాటిన నేటికీ మోటార్ సైకిల్ సంబంధించిన రూల్స్ రూపొందించలేదని విమర్శించారు. మోటార్ సైకిల్ వస్తుందని ఆశించిన కార్మికులకు నిరాశే మిగిలిందన్నారు. వెంటనే విధి విధానాలు రూపొందించి వెల్ఫేర్ బోర్డులో కార్డు ఉన్న



కార్మికులందరికీ మోటార్ సైకిల్స్, మహిళా కార్మికులకు స్కూటీస్ ఇవ్వాలన్నారు. ఎ.ఎల్ ఓ పరిధిలో ప్రమాదమరణాలు, సహజ మరణాలు, పెండ్లి కానుక, ప్రసూతి సహాయం తదితర అనేక నష్టపరహారాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు, జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు మల్లేష్, కూరెళ్ళ నరసింహ, గాదె కృష్ణ,వంగాల మారయ్య, చేగురి నగేష్, చేకూరి మైసయ్య చేకూరి నగేష్, గట్టు లింగయ్య, వడ్డేపల్లి ఎల్లయ్య, ఒంగోలు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3లో సాలిడ్ ప్రొపలెంట్ బూస్టర్లను తయారుచేసిన పీఈఎల్ ఉద్యోగులు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్



ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 లో మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ పరిశ్రమ ఉద్యోగుల కృషి ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ టీవీ చౌదరి, డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్ దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీహరికోటలో గవర్నమెంట్ ఓన్డ్ కంపెనీ ఆపరేటర్ కింద విధులు నిర్వహిస్తున్న ప్రీమియర్ సంస్థ ఉద్యోగులు 400 మంది చంద్రయాన్-3 మిషన్ లో రాకెట్ పైకి వెళ్లడానికి ఉపయోగించిన సాలిడ్ ప్రొపలెంట్ బూస్టర్లను తమ ఉద్యోగులు తయారుచేశారని తెలిపారు. ఇస్రో తమకు అప్పగించిన బాధ్యతల మేరకు తమ ఉద్యోగులను సూళ్లూరుపేటలో రిక్రూట్మెంట్ చేసి, వారిని శ్రీహరికోటలో చేర్చామన్నారు. చంద్రయాన్-3 మిషన్ విజయవంతం కావడానికి తమ ఉద్యోగుల పాత్ర ఉండటం గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.



కాటేపల్లిలో పీఎస్ఎల్‌వీ బూస్టర్ల తయారీ

ఇస్రో నుంచి వచ్చిన రిక్రూట్‌మెంట్ మేరకు మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఉన్న ప్రీమియర్ పరిశ్రమ-2 లో పీఎస్ఎల్‌వీ బూస్టర్లు తయారు చేస్తున్నామని పీఈఎల్ సంస్థ యాజమాన్యం తెలిపింది. దీనిలో భాగంగా నెల క్రితం ఆరు పీఎస్ఎల్ బీ బూస్టర్లు కావాలని తమకు చెప్పగా ఇప్పటివరకు మూడు బూస్టర్లను పంపించామన్నారు. పీఎస్ఎల్‌వీ బూస్టర్లను ఇస్రో త్వరలో ప్రారంభించే మరికొన్ని మిషన్లలో ఉపయోగించనున్నారని తెలిపారు.

పీఈఎల్ కంపెనీ యాజమాన్యానికి, ఉద్యోగులకు కృతజ్ఞతలు


చంద్రయాన్-3లో ప్రొపలెంట్ బూస్టర్లను తయారు చేసిన పీఈఎల్ కంపెనీ యాజమాన్యానికి, ఉద్యోగులకు మండలంలోని పెద్ద కందుకూరు గ్రామ సర్పంచ్ భీమగాని రాములు హర్షం వ్యక్తం చేసి, కృతజ్ఞతలు తెలిపారు.గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రయాన్-3 లో మిషన్లో రాకెట్ పైకి వెళ్లడానికి ఉపయోగించిన సాలిడ్ ప్రొపలెంట్ బూస్టర్లను 400 మంది పిఈఎల్ కంపెనీ ఉద్యోగులు తయారీకి కృషి చేశారని కొనియాడారు. ప్రీమియర్ ఎక్స్ ప్లోసివ్ కంపెనీ పెద్ద కందుకూరు గ్రామంలో ఉన్నందుకు గర్వపడుతున్నామన్నారు. చంద్రయాన్-3 ప్రయోగం ఒక అద్భుతం అని అన్నారు. చంద్రుని దక్షిణ ధ్రువం పై విక్రమ్ ల్యాండర్ ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రోకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీశైలం, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



సహకార సంఘాల బలోపేతానికి కృషి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

థాయిలాండ్ లోని బ్యాంకాక్ లో అంతర్జాతీయ సహకార సంఘాల అభివృద్ధి పై జరుగుతున్న మూడవ రోజు వర్క్ షాప్ లో, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు చైర్మెన్ కొండూరి రవీందర్ రావుతో కలిసి వైస్ చైర్మెన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ప్రసంగించారు . రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సహకార సంఘాల బలోపేతానికి కృషి జరుగుతుందని చెప్పారు. కుఫర్ అగ్రికల్చర్ అండ్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ బీఏసీసీని సందర్శించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వివిధ జిల్లాల డిసిసిబి




పేదల మనసెరిగి పాలన చేస్తున్న సీఎం కేసీఆర్

- గత పాలకుల పాలనలో పడ్డ గోసను మళ్లీ తెచ్చుకోవద్దు
- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

నవతెలంగాణ-మోత్కూరు

సీఎం కేసీఆర్ పేదల మనసెరిగి పాలన చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. అందుకు ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్, బీసీ బంధు, దళితబంధు లాంటి పథకాలే నిదర్శనమని, ప్రజలెవరూ కోరకముందే సంక్షేమ పథకాలపై ఆలోచన చేసి ఆచరణలో పెట్టి అమలు చేస్తున్నారన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని ఎల్ఎన్ గార్డెన్స్ లో మున్సిపాలిటీతో పాటు మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 1077 మంది దివ్యాంగులకు రూ.4016 పింఛన్ల పెంపు ప్రొసీడింగ్ కాపీల అందజేత, మోత్కూరు మండలంలో 93 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అధిక పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.వెయ్యిలోపే పింఛన్ ఇస్తున్నారన్నారు. దివ్యాంగులు వేరే పని చేసుకునే అవకాశం ఉండదని, వారికి ఎంతో కొంత ఆసరయ్యేలా వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా సీఎం కేసీఆర్ రూ.4016 పింఛన్ ఇస్తున్నారని, వృద్ధులు, వికలాంగులకు కూడా త్వరలోనే పింఛన్ల పెంపు ఉంటుందని తెలిపారు. పదేళ్ల ముందు గత పాలకుల పాలనలో ప్రజలు ఎంతో గోస పడ్డారని, ప్రతిపక్ష నాయకుల మాయలో పడి మళ్లీ ఆ గోసను తెచ్చుకోవద్దన్నారు. మోత్కూరు మున్సిపాలిటీకి ఇప్పటికే రూ.20 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మెయిన్ రోడ్డు విస్తరణకు రూ.4 కోట్లు మంజూరైనందున ఆ పనులు కూడా త్వరలోనే జరుగుతాయన్నారు. తిరుమలగిరి ప్రగతి నివేదన సభకు వచ్చిన మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ



మేరకు మోత్కూరు మున్సిపాలిటీకి రూ.10 కోట్లు మంజూరు చేయించారని, ఆ నిధులను సీసీ రోడ్లు, మురికి కాల్వలు, కాలనీల అభివృద్ధికి ఖర్చుచేయాలని చెప్పారు. నియోజకవర్గంలో గతంలో పోల్చితే ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు చూస్తూనే ఉన్నారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు పని చేస్తున్నారని, సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలని, రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఇన్‌చార్జి డీఆర్డీవో నాగిరెడ్డి, జడ్పీటీసీలు గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, శ్రీరాముల జ్యోతిఅయోధ్య, ఎంపీపీలు రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, దర్శనాల అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు కొండా సోంమల్లు, తీపిరెడ్డి మేఘారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్.వెంకటయ్య, కౌన్సిలర్లు గుర్రం కవితలక్ష్మీ నర్సింహారెడ్డి, పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామి, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొన్నె బోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, గిరగాని శ్రీను, గజ్జి మల్లేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

బీఆర్ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యమైందని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు .గురువారం మండల పరిధిలోని దంతూరు గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించిన మల్లికార్జున గొల్ల కురుమల యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి గ్రామాలలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. పోచంపల్లి మండల వ్యాప్తంగా అధిక నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ కమిటీ కార్యకర్తలు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మొక్కలను నాటారు. మండలకేంద్రలోని పద్మనగర్ కాలనీలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మెగా సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు .అనంతరం మండల పరిధిలోని దోతి గూడెం గ్రామంలో ప్రసాదం సాయికిరణ్ ఇటీవల మృతిచెందడంతో కుటుంబ



సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డిమండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు సీత వెంకటేశం కందాడి భూపాల్ రెడ్డి రావుల శేఖర్ రెడ్డ మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి సర్పంచ్ దోటి కుమార్ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి పిసర్ల రవీందర్ రెడ్డి, గోడల ప్రభాకర్ కోట అంజిరెడ్డి పగిళ్ల రామ్ రెడ్డి ఉప్పునూతల వెంకటేశం పాల్గొన్నారు.

భారత ప్రభుత్వ గణాంకాల అధికారుల సర్వే



నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణకేంద్రంలో గురువారం భారత ప్రభుత్వ గణాంక పథకంలో అమలు, మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉన్న జాతీయ గణాంక ప్రాంతీయ కార్యాలయం ఎన్ఎస్ఎస్ ఓ , నేషనల్ శాంపిల్ సర్వే కార్యాలయం, హైదరాబాద్ నుండి, సీనియర్ స్టాటిస్టికల్ అధికారి ఎన్‌డి .ప్రమోద్, ఆలేరు పట్టణం లో పట్టణ స్వరూప సర్వే తీరును పరిశీలించారు. జాతీయ గణాంక శాఖ అధికారి కొమ్మేర సతీష్ ఆగస్ట్ మొదటి వారంలో ఆలేరు పట్టణంలో మునిసిపల్ సిబ్బంది సహకారంతో సర్వే ప్రారంభించారు . సర్వే లో భాగంగా వార్డుల్లో నివసిస్తున్న ప్రతి 120-150 కుటుంబాలకు ఒక బ్లాక్ గా , ప్రతి కట్టడాన్ని ఇస్రో సహకారంతో ఉన్న అప్లికేషన్ లో ద్వారా పొందు పరుస్తారని సీనియర్ అధికారి ప్రమోద్ తెలిపారు. ఈ సర్వే నేటి వరకు 1,2,6,7,9,10 వార్డుల్లో పూర్తయిందని తెలియజేశారు. మిగతా వార్డుల్లో సెప్టెంబర్ రెండో వారానికి తుది దశకు చేరుకుంటుందని పేర్కొన్నారు .ఆలేరు పట్టణం తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, మోత్కూరు, చౌటుప్పల్, భువనగిరి టౌన్, బీబీనగర్, రామన్నపేట, రఘునాథ్ పూర్, యాదగిరి గుట్ట, పట్టణాల్లో ఈ సర్వే ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ చక్రపాణి, సిబ్బంది ఉపేందర్, వార్డు బిల్ కలెక్టర్లు రమేష్, నాగేందర్, ఏలీయా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లి ప్రభుత్వ పాఠశాల దారిని కొనసాగించాలని ధర్నా

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల , ప్రాథమిక పాఠశాల కళాశాలకు సంబంధించిన దారి గేట్ తొలగించారని, ఆ దారిని కొనసాగించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు.మంచాల మధు, అధ్యక్షులు , పరమేశ్వర్ మండల నాయకులు , శివ కుమార్, గణేష్, నందు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ కృషి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ, ఉపాధ్యాయసమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తున్నదని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. ఆ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మొదటి పీఆర్‌సీ గడువు ముగిసినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు జరపలేదని ,ఇంకా రెండో వేతన సవరణ కమిటీ నియామకం కాలేదని , తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించి, వెంటనే ఉద్యోగులకు మధ్యంతర భృతిని (ఐ ఆర్) ప్రకటించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె రాజగోపాల్, జిల్లా పత్రికా కన్వీనర్ పి గోపాలకృష్ణ, జిల్లా క్రీడా కమిటీ కన్వీనర్ జి వెంకటేశం, భువనగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిపాటి మురళి, సోమ సత్తిరెడ్డిలు పాల్గొన్నారు.

బీసీ కోటాలో ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు

నవతెలంగాణ -మిర్యాలగూడ రూరల్

బీసీ కోటాలో తమకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతూ హైదరాబాదులోని గాంధీభవన్లో కాంగ్రెస్ నాయకులు జటంగి వెంకటనరసయ్యయాదవ్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గుండెబోయిన నాగేశ్వరావుయాదవ్, చేగొండి మురళీయాదవ్, చింతలచెరువు లింగయ్యయాదవ్, బోర మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్టియు సంఘం ఎల్లప్పుడూ పోరాడుతుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో పిఆర్టియు సంఘం అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అని ఈ సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, కోర్ కమిటీ మెంబర్ ఎం వెంకటరెడ్డి, పి వెంకటయ్య, కే అంజయ్య, ఈ పరమేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, మండల అధ్యక్షులు పి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సంపత్, ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

లయన్స్ క్లబ్, లైన్స్ క్లబ్ ఆఫ్ నవ్య ఆధ్వర్యంలో మండలంలోని గోరింకల పల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కందాల శోభా రాణి రెడ్డి, డిస్టిక్ కమిటీ చైర్మన్ బొల్లం శోభా కృష్ణమూర్తి, నెమరుగోమ్ముల రామ్మోహనరావు, ప్రతినిధులు లోకసాని అనిత, గోలి మంజుల, తక్కెలపల్లి ప్రభాకర్ రావు, ఎన్ సూర్యచంద్రరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాస కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ స్వయంభు కాళికామాత దేవాలయంలో శ్రావణమాసంలో జరిగే పూజా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం ఆలయ ఆవరణలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ గర్రె మురళీమోహన్, గౌరవాధ్యక్షులు బ్రహ్మదేవర రవిశంకర్, ప్రతినిధులు కే.పరమేష్, పి. వెంకన్న, ఎల్ .సత్యనారాయణ, ఏ.సతీష్, వి. ప్రవీణ్, సిహెచ్ యాదగిరి, బచ్చు శ్రీను, కె.రమేష్, సైదులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల నోటిఫికేషన్ కాపీలు దహనం

2వ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరుగుతున్న రెండోవ ఏఎన్‌ఎంల నిరవధిక సమ్మె తొమ్మిదివ రోజు నోటిఫికేషన్ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత16 నుండి 20.ఏళ్లుగా రెండవ ఏఎన్‌ఎంలు నిర్విరామమంగా ఆరోగ్యవంతమైన సమాజం తయారు చేయడం కోసం పనిచేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఏఎన్‌ఎం లందరిని బే షరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్‌ఎం ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నకుమారి, జిల్లా కార్యదర్శి నర్సమ్మ, నాగమణి, వసంత, సులోచన, హరిత,సుశీల, గీతరాని, అరుణ, సుప్రియ, సుమతి, శోభ, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే

ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ఎస్పీ అపూర్వరావు గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10 మందిని కోర్టులో హాజరుపరచగా 2 వ క్లాస్ మెజిస్ట్రేట్ కె.శిరీష నల్లగొండ పట్టణానికి చెందిన ఒక్కరికి అయిదు రోజులు జరిమానా, మరొకరికి రెండు రోజులు, ఇంకొకరికి ఒకరోజు జైలు శిక్ష విధించినట్టు తెలిపారు. మిగిలిన వ్యక్తులకు మొత్తం 13,500 రూపాయల జరిమాన విధించారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు ఫ్రూట్ జ్యూస్ పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు నాంపల్లి సతీష్, పానగంటి మహేష్ ఆధ్వర్యంలో గురువారం ఫ్రూట్ జ్యూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు, సంఘ సభ్యులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం సభ్యులు పొలగోని శ్రీకాంత్, నాంపల్లి శివ, మరేపాకుల శివ, నాంపల్లి శంకర్, బోల్గం శ్రీకాంత్, లెక్చరర్లు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం సేకరణకు ప్రణాళిక సిద్ధం చేయాలి

•అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వచ్చే వానాకాలం 2023-24 సీజన్‌కు వరి ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో వచ్చే వానాకాలం 2023-24 సీజన్ వరి ధాన్యం సేకరణపై వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023-24 సీజన్‌లో జిల్లాలో 4 లక్షల 27 వేల 964 ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, 10 లక్షల 61 వేల 144 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుందని,ఇందులో సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా అని తెలిపారు. అక్టోబర్ చివరి వారం నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం వుందని,వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సహకార శాఖ ,తూనికలు కొలతలు శాఖ,మిల్లర్ లు అక్టోబర్ 1 నుండి కార్యాచరణ ప్రణాళికతో వరి ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా లో 274 కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ, పీఏసీఎస్ ద్వారా ఏర్పాటుకు ప్రాథమికంగా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతుల నుండి ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ.2203, సాధారణ రకం క్వింటాల్‌కు 2183 మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. గన్నీలు ఒక కోటి 25 లక్షలు అవసరం అవుతాయని, 72 లక్షలు వున్నట్లు,పౌర సరఫరాల సంస్థ గన్నీలు సమకూర్చుకోవాలాని, అదే విధంగా రవాణాకు ఏర్పాట్లు చేయాలని పౌరసరఫరాల డీఎంను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు టార్పా లీన్‌లు, ప్యాడి క్లీనర్‌లు, తూకం యంత్రాలు మార్కెటింగ్ శాఖ సరఫరా చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌరసరఫరాల డీఎం నాగేశ్వర్‌రావు, వ్యవసాయశాఖ జేడీ.సుచరిత, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, జిల్లా గ్రామీణాభవృద్ధి సంస్థ అదనపు పీడీ శైలజ, ఎఫ్‌సీఐ మేనేజర్ శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ప్రతినిధులు యాదగిరి, బాబీ, తదితరులు పాల్గొన్నారు.

నేర్మట వాసికి ఓయూలో సీటు

నవతెలంగాణ-చండూరు



చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామానికి చెందిన కడారి అన్నమయ్య ఇటీవల విడుదల అయిన ఓయూ ఎంట్రన్స్ ఫలితాల్లో 78 వ ర్యాంక్ సాధించి ఎమ్మెస్సీ కెమిస్ట్రీ లో సీటు పొందాడు. అన్నమయ్య నల్లగొండ జిల్లాలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గణశ్యామ్ అభినందనలు తెలిపాడు. గ్రామంలోని యువకులు, సీట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

భోజనం ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకులకు సుమారు 120 మందికి భోజనం ప్యాకెట్లను సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, నరేందర్‌రెడ్డి, అస్లం, నాజిముద్దీన్ అయుబ్, చేతుల మీదుగా పంపిణీ చేశారు. అల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉమర్ అఖిల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని రోగుల వెంట వచ్చే సహాయకులకు ప్రతి గురువారం భోజన ప్యాకెట్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహక సభ్యులు ఉర్దూ జర్నలిస్టులు హఫీజ్ రఫీ యుద్దీన్, హఫీజ్ రఫీక్ ఖాన్‌తోపాటు హఫీజ్ ఇంతియాజ్ ఖాన్, జియా యూనస్, అమీన్ సోను, అకీబ్, నయం సజ్జు, నాయబ్ చున్ను, నజీర్, ఆస్పత్రి సిబ్బంది నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన గాధగోని శంకరయ్య గౌడ్ దశదినకర్మకు టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా పాల సంఘం చైర్మెన్ పుట్ట వెంకన్న తండ్రి పుట్ట ఆంజనేయులు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, ఎంపీటీసీ వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జింజిరాల వెంకన్న, తాటి శ్రీను, అంజి, నాగరాజు, చింతల నగేష్, వెంకట్‌రెడ్డి, యాత వెంకన్న, ముత్తయ్య పాల్గొన్నారు.

'24 గంటల విద్యుత్తు సరఫరా చేసి పంటలు కాపాడాలి'

నవతెలంగాణ-వేములపల్లి

24 గంటలు విద్యుత్ సరఫరా చేసి మండలంలో ఎండుతున్న పంటలను కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఎండుతున్న వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రకటిస్తూ రైతులని మోసం చేస్తున్నారన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్‌లో రైతులు 24 గంటల విద్యుత్ సరఫరా నమ్ముకుని సాగు చేస్తే 12 గంటల విద్యుత్ కోత విధిస్తున్నారన్నారు. వేల రూపాయలు వెచ్చించి సాగుచేసిన వరి పంటలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే 24 గంటల విద్యుత్ సరఫరా చేసి పంటలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగారెడ్డి, సైదులు ,వీరయ్య వెంకన్న, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన ఒగ్గువాని నిరుపేద కుటుంబంలో జన్మించి అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకునేందుకు అవస్థలు పడుతుండడంతో విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీని గురువారం బాధితురాలి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, చీకటి ఉపసర్పంచ్ ఏరుకొండ శ్రీనివాసు, ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

'బీసీలకు అన్యాయం చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం'

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

సీఎం కేసీఆర్ ప్రకటించిన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో బీసీలకు తీరని అన్యాయం చేశారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత అన్నారు. గురువారం పట్టణంలో బీసీ, ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో 55 శాతం ఉన్న బీసీలకు కేవలం 22 మంది బీసీలకే ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి 10శాతం కూడా లేనటువంటి అగ్రవర్ణాలకు 58 ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం మిర్యాలగూడ నియోజక వర్గ అధ్యక్షులు కొర్ర పిడత సురేష్ యాదవ్. సైదమ్మ. దనమ్మ, గణేష్.తరుణ్, వినయ్, చింటు పాల్గొన్నారు.



చారిత్రక నిర్ణయంతో వికలాంగులకు మరింత ఆసరా

నవతెలంగాణ-దేవరకొండ

చారిత్రక నిర్ణయంతో వికలాంగులకు పెంచిన ఆసరాతో మరింత ఆర్థిక భరోసా కల్పించారని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో పెరిగిన పెన్షన్ మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. ప్రపంచంలోనే మరక్కడ లేనటువంటి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రం అందజేస్తుందని తెలిపారు. వికలాంగులకు పించన్లు రూ.3,016 నుండి వెయ్యి రూపాయలు పెంపుతో రూ.4,016 ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీలు చింతపల్లి సుభాష్, గోరేటి పుల్లమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ ముక్కమల్ల బాలయ్య, తుం నాగార్జున్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ పేర్వాల జంగారెడ్డి, మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్‌యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బన్సీలాల్, అరేకంటి రాములు, అర్వపల్లి నర్సింహ, శీలం శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించడానికి వచ్చిన కలెక్టర్ కర్ణన్ ను గురువారం ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదని, సరైన వైద్య సదుపాయాలు లేక మండల పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా కిష్టరాయిన్ పల్లి, శివన్నగూడ రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తిచేసి సాగునీరు అందించాలని కోరారు. వికలాంగులు సదరం సర్టిఫికెట్ కు దరఖాస్తు చేసుకోవడానికి మీసేవ కేంద్రాలలో కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే ఉంటుందని దానిని 1 గంట వరకు పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ శంకర్ డాక్టర్ ప్రదీప్, దీపక్, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ చెల్లం పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల మధ్య ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వికలాంగుల మధ్యన ఒకరోజు ముందుగా నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన సందర్భంగా పలువురు వికలాంగులు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఎమ్మెల్యేకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కందుల లక్ష్మయ్య, భువనగిరి దేవేందర్, సందినేని జనార్దన్ రావు, వట్టిపల్లి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్ రెడ్డి, తగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

28న "వరుణహోమం" సహస్ర ఘట్టాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవి సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి మెయిన్ బజార్ శివాలయంలో ఈనెల 28న శ్రావణమాసం రెండవ సోమవారం ఉదయం 9 గంటల నుండి సహస్ర ఘట్టాభిషేకం (వరుణ యాగం) కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ చైర్మెన్ డాక్టర్ బండారు కుశలయ్య తెలిపారు. గురువారం శివాలయంలో ఆలయ కమిటీ చైర్మెన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరిలతో పాటు ఆలయ కమిటీ సభ్యులతో వరుణ యాగం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కుశలయ్య మాట్లాడారు. రాష్ట్రమంతా వర్షాలు లేక కుంటలు చెరువులు ఎండిపోయాయని, శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యామ్ లు, నిండ లేదని వర్షాలు నీరు లేక పంట పొలాలు సైతం నీళ్లు దొరకని కరువు పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని.. శ్రీ మల్లికార్జున స్వామి వారికి "రైస్ మిల్లర్స్" అసోసియేషన్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఉదయం తొమ్మిది గంటల నుండి వేద పండితులచే విరాట పర్వం, వరుణ హెూమం రుద్ర హెూమం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు సహస్ర ఘటాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పుర ప్రముఖులు అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి, ముందుగా స్వామివారి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుడిపాటి శ్రీనివాస్ కార్యదర్శి రంగ లింగయ్య, కోశాధికారి పైడిమర్రి సురేష్, ఆలయ కమిటీ సభ్యులు కొండూరు రంగయ్య, జయిని రవికుమార్, యాచూరి లక్ష్మీనరసింహారావు, చిట్టిప్రోలు వెంకట సీతారామయ్య, జయినిరాములు, పోలిశెట్టి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



' రవీంద్రకుమార్ గెలుపు ఖాయం'

నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ ఖిల్లాపై నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో నాల్గవసారి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ విజయం ఖాయమని తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, చింతపల్లి మండల బిఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు అన్నారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసిఆర్ రమావత్ రవీంద్ర కుమార్ ప్రకటించిన సందర్భంగా గురువారం క్యాంప్ కార్యాలయంలో రామవత్ రవీంద్ర కుమార్‌ను తీదేడు గ్రామ బీఆర్ఎస్ పార్టీ తరుపున మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు, తీదేడు పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, కాయితి బచ్చిరెడ్డి, దాసరి తిరుపతయ్య, సివర్ల పర్వతాలు యాదవ్, రాశిక పాండయ్య, మర్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- గృహలక్ష్మి దరఖాస్తులను పెండింగ్ ఉంచవద్దు
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు సందర్భంగా ఆగస్ట్ 26 న రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం లో బాగంగా జిల్లాకు కేటాయించిన 8 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఫారెస్ట్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. అదేవిధంగా హరితహారం కింద నిర్ధారించిన మొక్కల లక్ష్యం పూర్తి చేయాలన్నారు. దశాబ్ది సంపద వనాల ఏర్పాట్లు ముమ్మరం చేయాలని అధికారులకు తెలిపారు. మొక్కలు నాటడానికి అటవీ, ఇరిగేషన్ భూములను వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటిన ప్రదేశంలో బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. కనగల్, నాంపల్లి, మునుగోడు మండలాలు హరితహారం లో వెనుకబడి ఉన్నాయని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. గృహలక్ష్మి దరఖాస్తులను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తహసిల్దారుల వద్ద నుండి వెరిఫికేషన్ పూర్తయిన వివరాలు తీసుకొని డాటా ఎంట్రీ చేయాలని ఆయన ఆదేశించారు. అర్హులైన వారి గృహలక్ష్మి దరఖాస్తులను ఎక్కడ పెండింగ్లో ఉంచరాదు అన్నారు. ఈ విషయంలో తహసిల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. గ్రామపంచాయతీ భవనాలు, వైకుంఠధామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనుల పురోగతి వివరాలను గ్రామ పంచాయితీ వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, డి.అర్.డి. ఓ అదనపు పీడీ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ డేకేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

సీనియర్ సిటిజన్ డేకేర్ సెంటర్ ఏర్పాటుకు నల్లగొండ పట్టణంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. గురువారం నల్లగొండ పట్టణంలో మున్సిపల్ అధికారులతో సీనియర్ సిటిజెన్ డే కేర్ సెంటర్ ఏర్పాటుపై వివిధ ప్రాంతాలను పరిశీలించారు. పట్టణంలో అనపూర్ణ క్యాంటీన్ పక్కన ఉన్న స్థలంలో ఏర్పాటుకు కన్సల్‌టెంట్ ద్వారా డీపీఆర్ రూపొందించాలన్నారు. అనంతరం ఐటీ టవర్ పక్కన ఉన్న కాల్వ 300 మీటర్ల వరకు తుమ్మ చెట్లు, పొద చెట్లు తొలగించాలని, రైలింగ్ గ్రాస్‌తో సుందరీ కరణ చేయాలని, రోడ్డు పనులు త్వరగా పూర్తి వేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి, మున్సిపల్ డీఈలు ఉన్నారు.

మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని దేవరకొండ శాసన సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలం కొరొని తండాకు చెందిన 60మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, రమావత్ తూలిసిరామ్, కొర్ర శంకర్, మంతునాయక్, కొర్ర రమేష్ ,రాములు, జబ్బార్ లాల్, నరేష్, రమేష్, కొర్ర ప్రవీణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ప్రజా చైతన్య యాత్ర

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా చైతన్య యాత్ర గురువారం నాంపల్లి మండలంలోని లక్ష్మణాపురం, స్వాములవారి లింగోటం, వడ్డేపల్లి, చిట్టెంపహాడ్, నెవిల్లగూడెం, పెద్దాపురం, నాంపల్లి మండల కేంద్రంలో కొనసాగింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను వివరిస్తూ ప్రస్తుతం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ యాత్రలో నాంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము బిక్షం, దామెర యాదగిరి, పానుగంటి వెంకటయ్య, హనుమంతచారి, అరుణ, నాంపల్లి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

'రానున్న ఎన్నికల్లో అధికారం ఖాయం'

నవతెలంగాణ-పెన్ పహాడ్

రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని పాండిచ్చేరి ఎమ్మెల్యే ఆర్చి అశోక్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని సత్యా గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పేదలకు సొంతింటి కల నెరవేరాలంటే భాజపాకు అధికారం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అణచివేతల, అక్రమాలు అవినీతి పాలన నడుస్తుందని విమర్శించారు. రాష్ట్రంపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని, సీఎం కేసీఆర్ కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల్లో లక్షల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కర్నాటి కిషన్, సంకినేని వరుణ్‌రావు, కట్కూరి కార్తీక్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేంద్ర, శివ, సర్పంచ్ నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, మండల ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, తూముల సాయి, విజయ్ కుమార్, మధు, సుందర్, అప్పయ్య, అశోక్, గోపాలకృష్ణ, సైదులు, హరికృష్ణ, రాపర్తి వెంకన్న ,గోపగాని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

9వ రోజుకుచేరిన రెండవ ఏఎన్ఎంల సమ్మె

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన రెండవ ఏఎన్ఎంల సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సూర్యపేట పట్టణంలో కొత్త బస్టాండ్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం దాకా ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహం ముందు ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ జీవో కాఫీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు అనే కనికరం లేకుండా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అడగని వారికి వరాలిస్తూ ఉంటాడని అడిగినవారికి వారి సమస్యల పరిష్కరించకుండా గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ వైద్య శాఖలో రెండవ పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్‌చ ఏశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, రెండో ఏఎన్ఎం జిల్లా నాయకురాలు లక్ష్మీబాయి, స్వప్న, రూపా, రాణి, రజిత, మమత, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని వారికి ఉద్యోగ జీవిత భద్రత కల్పించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు ఈ నెల 16 నుండి నిరసన తెలియజేస్తున్న ఏఎన్ఎంల కు నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ గా మారిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి వీఆర్ఎస్ దగ్గర పడ్డదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు కార్మికులను అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, ఐఎన్టీయూసీ నాయకులు బంటు చొక్కాయ్య గౌడ్ చింతకాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

దయనీయంగా విద్యుత్ అధికారుల పనితీరు

నవతెలంగాణ- నేరేడుచర్ల

నేరేడుచర్ల లోని విద్యుత్ అధికారుల పనితీరు అత్యంత దయనీయంగా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతాంగానికి, పరిశ్రమలకు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రకటిస్తున్న విద్యుత్ అధికారులకు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు, సిపిఐ పార్టీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సవాల్ చేస్తున్నాయని ఎక్కడ విద్యుత్ సరఫరా చేస్తున్నారో చూపించాలని ఆయన డిమాండ్ చేశారు .



నూతన తిమ్మాపురం గ్రామంలో పూజలు

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని బియన్ తిమ్మాపురం నూతన గ్రామంలో బొడ్రాయి, హనుమాన్ విగ్రహం ప్రతిష్టాప నా నాలుగు రోజుల కార్యక్రమంలో గురువారము యజ్ఞం కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జిన్న మల్లేష్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిన్న కృష్ణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నం శ్రీశైలం, ముదిరాజ్ పెద్ద కులస్తుడు జిన్నా నరసింహ, పిన్నం సుధాకర్ పిన్నం జాంగిర్, జిన్న శంకరయ్య, జిన్నా నరసింహ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల నాయకులు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొలనుపక గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు సొంటెం ప్రవీణ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోసాని కరుణాకర్ ,చీర బోయిన నరేష్, పరమేష్, నాగరాజు, హరీష్ ,శివ సాయి, మధు ,గణేష్, అనిల్, హరిబాబు, వినయ్, నరేష్ ,ముత్తు, కరుణాకర్, రాజేందర్, దుర్గా, భాను తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ ప్రభుత్వంలో మార్పు సాధ్యం'

నవ తెలంగాణ -బొమ్మలరామరం

కష్టపడితే రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని కర్ణాటక ఎమ్మెల్యే చంద్రులమాని అన్నారు.మండలంలోని గురువారం ఆ పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్రం ఇన్చార్జి ఆధ్వర్యంలో ప్రవాస్ యెజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఒక కుటుంబం చేతిలో బందీ అయిందన్నారు. రాష్ట్రంలో బిజెపికి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్,సుదగాని హరిశంకర్ గౌడ్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మాదిరెడ్డి సుభాష్ రెడ్డి, ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అందరికీ రుణమాఫీ చేయాలి

- **టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి**

నవతెలంగాణ -ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తున్నామని 2018 నుండి 2020 మధ్యకాలంలో తీసుకున్న రైతులకు రుణమాఫీ అవుతుందని చెప్పడం తప్పుడు ప్రచారం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగం ఉపేందర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం మండలంలోని కొల్లూరు గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో రైతు లక్ష రూపాయలు తీసుకున్నప్పటికీ రెండు సంవత్సరాల వ్యయంలో 34 వేల రూపాయలు వడ్డీ పడగా అంతకుముందు లక్ష రూపాయలు తీసుకున్న రైతు 40 వేల రూపాయలు వడ్డీ ఉండగా మొత్తం 80 వేల రూపాయలు అసలుకు వడ్డీ ఉండడంతో లక్షకు 20వేల రూపాయలు అసలు మాత్రమే పోతుందని ఈ నాలుగు సంవత్సరాలు వడ్డీ బ్యాంకులకి కట్టవలసిన పరిస్థితి వచ్చిందన్నారు నాలుగు సంవత్సరాల కాలంలో వడ్డీలు కట్టని యెడల బ్యాంకు దారులు రైతుల దగ్గరికి వచ్చి వసూలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అదేవిధంగా గతంలో రైతుబంధు రైతు ఖాతాలో జమ కావడం వల్ల రైతుబంధు రాకుండా ఓల్డ్ లో పెట్టి తీసుకున్న అప్పుకు రెన్యువల్ చేయాలని బ్యాంకు దారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంత ఇబ్బంది పడుతూ రైతులు వడ్డీలు కడుతూ ఇప్పుడు మాత్రం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామన్న మాట అసాధ్యం అన్నారు. రైతులకు 20,000 మాత్రమే రుణమాఫీ అవుతుందని గంటాపరంగా పేర్కొన్నారు .లక్ష రూపాయల రుణమాఫీ అవుతుందని రైతు బ్యాంకుల దగ్గరికి వెళ్తే పాస్ బుక్కులు ఇయ్యలేని పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసి రైతుల ఇంటికి పాస్బుక్కులు పంపించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఉందన్నారు రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బి ఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల మోసం చేస్తుందని మండిపడ్డారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,మాజీ పాల సెంటర్ చైర్మన్ గాజుల దశరథ, డైరెక్టర్ అచ్చిని బిక్షపతి ,మహిళ అధ్యక్షురాలు దీప, నాయకులు రంగయ్య ,అంజయ్య ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ ఎంట్రన్స్‌లో ప్రతిభ చాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ -రామన్నపేట

2023-24 విద్యా సంవత్సరానికి గాను కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్స్ టెస్ట్ (సిపిజిఇటి) లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు ఎం.ఎస్సీ ఫిజిక్స్ లో కె.నీరజ-111, కె.ప్రియాంక-192, వి.సాయిప్రియ-380బీ ఎం.ఎస్సీ బాటనీ- కె.అంబిక-100, ఎం.ఎస్సీ కెమిస్ట్రి కె.నిఖిల్-602, ఎం.ఎస్సీ జువాలజీ- ఎన్.నవ్య -606, ఎం.కాం సిహెచ్.జగదీశ్వర్- 1664 తో తమ ప్రతిభను చాటారాని కళాశాల ప్రధానాచార్యులు వి.శ్రీనివాస్ రెడ్డి గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. గ్రామీణ ప్రాంతమైనప్పటికిని కళాశాలలో మంచి అకడమిక్ వాతావరణం కల్పించడం ద్వారా విద్యార్థులు ర్యాంకులు సాధించగలిగారని, నిబద్ధత ఉన్నత విద్యార్హతలు, అనుభవం కలిగిన అధ్యాపకుల ద్వారా ప్రారంభం నుంచే విద్యార్థుల కెరీర్ ను దృష్టిలో ఉంచుకొని శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. కళాశాల ప్రతిభను చాటిన విద్యార్థినీవిద్యార్థులను, ర్యాంకులు రావడానికి కృషిచేసిన అధ్యాపకులు డా.ఆర్ యాదగిరి, ధర్మపురి మధు, డి. బాల నర్సింహ, పి.రమాదేవి, డా.పి.బ్రహ్మం లను ప్రధానాచార్యులు శ్రీనివాస్ రెడ్డి, పూర్వ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య, ఏఓ మంజర్ జాఫ్రి, పూర్వ విద్యార్థుల సంఘం, పేరెంట్స్ కమిటీ అభినందించారు. దోస్త్ స్పెషల్ డ్రైవ్ అడ్మిషన్లు ఈ నెల 28 నుండి వచ్చేనెల 4 వరకు కొనసాగుతాయని, విద్యార్థులు తమ ఉజ్వలమైన భవిష్యత్తు కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట కు ఆప్షన్ ఇచ్చుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

భువనగిరి : ఓయూ ప్రకటించిన పిజీ ఎంట్రన్స్ ఫలితాలలో జాగృతి విద్యార్థులు వివిధ సబ్జెక్టు లలో తమ ప్రతిభ ను చూపి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. వివిధ సబ్జెక్టు లలో శెట్టి మధురి జియాలజీ 24 వ ర్యాంకు, కీసర స్నేహ జియాలజీ 59 వ ర్యాంకు, గుండెబోయిన రేణుక 91 వ ర్యాంకు, %దీ%.కల్పన కెమిస్ట్రీ 127 వ ర్యాంకు, కందికొండ సౌమ్య కామర్స్ 159 వ ర్యాంకు, శెట్టి మధురి కెమిస్ట్రీ 499 వ ర్యాంకు వంటి ఉత్తమ ర్యాంకు లను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు లో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ . మణిపాల్ రెడ్డి ,అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

'అనుచరులకే బీసీ బంధు'

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం:

బీసీ బంధు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చారని మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన కానుగుల వెంకటేశ్ ఆరోపించారు. గురువారం ఒక ప్రకటనలో తన ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుడను అయిన తాపే డిగ్రీ వరకు చదివాను తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూసి ఉద్యోగాలు రాక కులవృత్తి చేసుకొని బతుకుతున్నానన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ బందు ఇస్తామని నియమాలకు విరుద్ధంగా అర్హులైన వికలాంగులను కాదని టిఆర్ఎస్ ప్రభుత్వ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అనుచరులకు మాత్రమే బీసీ బందును ఇచ్చారని ఆయన ఆరోపించారు. పుట్టపాక గ్రామపంచాయతీ ముగ్గురిని మాత్రమే టిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వాళ్లను ఎంపిక చేశారన్నారు. అంగవైకల్యంతో ఉన్నవారిని గుర్తించకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం తన లాంటి నిరుపేద కుటుంబాలను మోసం చేశారన్నారు. ఈ ప్రాతిపదికన ఎంపిక చేశారని ఎంపీడీవోని అడిగితే మాకు సంబంధం లేదని చెప్తున్నారన్నారు.మమ్ముల ఆదుకునే నాధుడే లేడా అని వెంకటేశా ఆవేదన వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ- రాజాపేట

రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి 380వ రోజుకు చేరింది. ఈ దీక్షకి సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు,చల్లూరి చిన్న పోశయ్య ,బల్ల నరహరి సామల భాస్కర్, మారబోయిన సోమయ్య, చేన్నఅమరేందర్, చేన్ననర్సింగరావు, తమ్మలిదశరత, బత్తేం సిద్ధులు , కుడుదులపద్మారావు, ఎలగందులశ్రీనివస్, కటకంనగేష్ ,కటకంశివ కటకంగణేష్, మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య గౌడ్ ,ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- **వాహనాలు జప్తు**
- **చింతపల్లి ఎస్సై డి .సతీష్ రెడ్డి**

నవతెలంగాణ -చింతపల్లి

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్సై డి. సతీష్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన చింతపల్లి మండలంలోని వాహనాల తనిఖీలో భాగంగా మండలంలో ఎవరైనా నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపిన, లైసెన్సు లేకుండా నడిపిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. సుమారు పది బండ్లు స్టేషను కు తరలించినట్టు ఎస్సై .సతీష్ రెడ్డి తెలిపారు. చింతపల్లి మండల వ్యాప్తంగా 34 గ్రామ పంచాయతీలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన, అనుమానిత వ్యక్తులు కనిపించిన చింతపల్లి పోలీసు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.



పత్తి వరి పంటపై యూరియా ద్రావణాన్ని పిచికారి చేయాలి

- **జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ**

నవతెలంగాణ -రామన్నపేట

జిల్లాలో, మండలంలో ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున పత్తి పంటలను కాపాడుకోవడం కోసం రైతులు పత్తి పంటలపై రెండు శాతం యూరియా ద్రావణాన్ని పిచ్చికారి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని కుంకుడుపాముల గ్రామంలో పత్తి, వరి పంట చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలో మొగి పురుగు నివారణ కొరకు ఒక ఎకరానికి కార్టఫ్ హైడ్రోక్లోరైడ్ మందును 400 గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు ఆమె సూచించారు. వరిలో పోషక లోపం నివారించు కొనుటకు 13.0.45 మందును ఎకరానికి 500 గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు భద్రయ్య, సంతోషా చారి, ప్రశాంత్ చారి, ఏ. ఈ. ఓ. ఎం.శ్రీనివాస్, రైతులు ఉన్నారు.



వంగపల్లి గేటు మూసివేత

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో గురువారం, రైల్వే గేటు ఆగస్టు 24 నుండి 31 వరకు మూసివేసి ఉంటుందని రైల్వే అధికారులు లేఖ విడుదల చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి నుంచి ఆలేరు రైల్వే మార్గంలో వంగపల్లి గేటు ఉన్నది. వరంగల్ హైవే నుంచి వంగపల్లి మీదుగా వెళ్లే బస్సులు ఆటోలు ఇతర ఇతర వాహనాలు వంగపల్లి గేటు ద్వారా యాదగిరిగుట్ట వరకు రోడ్డు మార్గం ఉంది. ట్రాక్ రిపేరింగ్ వర్క్స్, రోడ్డు సర్ఫేస్ ఇంప్రూమెంట్ పనులు చేస్తున్నామని, వాహనదారులు గమనించి యాదగిరిగుట్ట వెళ్లేవారు రాయగిరి మీదుగా గాని, పెద్ద కందుకూరు మీదుగా గాని రూట్ ఎంచుకోవాలని తెలిపారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ - రాజాపేట

రాజపేట మండలం చల్లూరు గ్రామంలో సట్ట మాధవి ఇటీవల హఠాత్తుగా మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ టి పి సి సి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బొంత సుధాకర్, మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, గుంటి బిక్షపతి, రఘు, ఎల్లయ్య, నంగునూరు మనీ గౌడ్, కొండపాక లక్ష్మీపతి, చాడ బంగారు, గుజ్జుక ఉపేందర్, సిదారపు భరత్, వర్కల కార్తీక్ , సట్ట మాణిక్యం, సట్ట శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మ గాని ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ ఆలేరు పట్టణంలో గురువారం గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు ఆయిల్ సత్తయ్య ఆధ్వర్యంలోమున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ చక్రపాణిలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, దుడల లింగం, ఎర్ర దేవదానం తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3విజయవంతంతో దేశం గర్వపడుతుంది

నవతెలంగాణ -ఆలేరుటౌన్

చంద్రయాన్-3 విజయవంతమైనందున దేశమంతా గర్వపడుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ అన్నారు. చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంగా గురువారం ఆలేరు పట్టణంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఎన్‌సీసీ యూనిట్ ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చంద్రుడు దక్షిణ ధ్రువం పై చంద్రయాన్ 3 విజయవంతంగా ల్యాండ్ అయినందుకు ఇస్రో శాస్త్రవేత్తలందరికీ అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ ,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, మంద సోమరాజు, సాంబశివ, నవీన్, ఖాజా అలీ, రవి, లక్ష్మమ్మ, కవిత ,మేరీ, స్వర్ణలత, విజయలక్ష్మి మీరా, దుర్గమ్మ. క్యాడెట్లు కమ్మంపల్లి శ్రీజస్విని, సీస వైష్ణవి, భాను, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీలను అవమానపరిచిన కేసీఆర్'

నవతెలంగాణ - భువనగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కేవలం 23 సీట్లు కేటాయించి బీసీలను కేసీఆర్ తీవ్రంగా అవమాన పరిచారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు గురువారం జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పులే చౌరస్తా వద్ద తెలంగాణ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి అధ్యక్షతన బీఆర్ఎస్ వ్యతిరేకంగానిరసన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే సాధారణ ఎన్నికల్లో, 119 నియోజకవర్గాలలో.. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు.. కేవలం 23 టికెట్లు మాత్రమే కేటాయించడం. బీసీల్లో 136 కులాలు ఉండగా కేవలం 6 కులాలకే టికెట్లను.. కేటాయించడం బాధాకరమన్నారు. కెసిఆర్ బీసీలను అవమానపరచడమేనని, తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే సాధారణ ఎన్నికల్లో... బిఆర్ఎస్ పార్టీని బీసీలు కచ్చితంగా ఓడగట్టి తీరుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. గౌరవ అధ్యక్షులు గోట్టిపాముల బాబురావు, జూకంటి ప్రవీణ్ కుమార్, సాయిని యాదగిరి, బోయిన యూన్సీ ముదిరాజ్,ఎరుకల వెంకటేష్ గౌడ్, అశోక చారి, సాంబేష్, గుండు జ్యోతి, దేవరకొండ నరసింహ చారి, గుండు నరసింహ గౌడ్,గౌలి కార్ కిషన్, బండి గారి రాజు గౌడ్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన పీవైఎల్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో లోని ప్రభుత్వాస్పత్రిని గురువారం ప్రగతిశీల యువజన సంఘం జిల్లా, డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలోసందర్శించారు. 30 పడకలుగా ఉన్నటువంటి పడకలను 100 పడకలుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వరు, జిల్లా కార్యదర్శి ఎలగందుల సిద్దులు, భువనగిరి డివిజన్ అధ్యక్షులు వడ్లకొండ నాగరాజు, భువనగిరి జిల్లా కార్యదర్శి శికిలం కుమారస్వామి, నాయకులు కోల క్రాంతి, పంజాల మురళి ,వడ్డేపల్లి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ భువనగిరి బరిలో పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

నవ తెలంగాణ - భువనగిరి రూరల్

కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ బీసీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ సీనియర్ నాయకులు పచ్చిమట్ల శివ రాజ్ గౌడ్ గాంధీ భవన్‌లో గురువారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ల్లిందాస్ ఆదినారాయణ, నానం కృష్ణ, శ్రీనివాస్ చారి, ఎడ్ల శ్రీనివాస్, కోట మహేందర్, చుక్క స్వామి, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఎర్ర శ్రీరాలు, మహేష్ నాయక్, మైలారం వెంకటేష్, విట్టల వెంకటేష్, ఆంజనేయులు, లొదియ్య, రసూల్, పాండు నాయక్, గంగాదేవి రవి, రాజశేఖర్, ఇలియ్య, సత్యనారాయణ, బాంబ్ శ్రీను , పిట్టల వెంకటేష్, మెరుగు స్వామి, రమేష్ గౌడ్, నాగేష్, పాక వెంకటేష్ యాదవ్, యట రాజు, ఓందాస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని సంగ్యతండా నుండి కాంగ్రెస్ పార్టీ లోకి సుమారు100 మంది



గిరిజనులు గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో,ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. చేరిన వారిలో ముల్కపల్లి మాజీ ఎంపీటీసీ సునవత్ ఊమ్లా నాయక్,మాజీ సర్పంచ్ భూక్య మీట్యా నాయక్,సునవత్ శంకర్ నాయక్ సీనియర్ నాయకుడు, భీమ్లా నాయక్,జాలియా నాయక్,దేవుల, సోమ్లా,సీతారాం,వషఉరాం,తుకారాం,రాజ్యు,బాష్యాపుల్యా,చంద్య,రాజు,లోక్యు,బిచ్చు,లక్ష్మణ్,గోవిండ్,ఉపేందర్,భూక్య రాములు,సోమ్లా,వీరన్న ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, తుర్కపల్లి పట్టణ అధ్యక్షులు సోమల వెంకటేష్, ఎంపీటీసీ మోహన్ బాబు,ఎస్సీ సెల్ పట్టు నాయక్, ఎస్సీ సెల్ సొన్నయిల రఘు, బీసీ సెల్ రామగోని వెంకటేష్,ఉప సర్పంచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

కళ్యాణ వైభోగమే..

- 19 నుంచి డిసెంబర్ 31 వరకు
- 53 శుభ ముహూర్తాలు..
- అనుబంధ రంగాల ఆశలు



నవ తెలంగాణ -బొమ్మలరామరం

జిల్లా వ్యాప్తంగా పెండ్లిండ్ల సందడి నెలకొననుంది. రెండు నెలల తర్వాత శుభ ఘడియలు రావడంతో భాజా బ. ` జ ం (తీ ల ం వొగనున్నాయి. శ్రావణమాసం ఆరంభంతో జిల్లా వ్యాప్తంగా వివాహాలు, గృహప్రవేశాలు, పట్టు పంచె, చీరలు, పుట్టు వెంట్రుకలు తీయడం తదితర శుభకార్యాలు నిర్వహించుకోవడానికి ముహూర్తాలు పెట్టుకునే పనిలో బిజీ బిజీగా మారుతున్నారు. ఈనెల 19 నుంచి డిసెంబర్ 31 వరకు 5 నెలలు పాటు 53 శుభ ముహూర్తాలు ఉండడంతో వివాహాల హడావుడి మొదలైంది. ఇప్పటికే కళ్యాణ మండపాలన్నీ బుక్కయ్యాయి. పురోహితులు, ఫొటోగ్రాఫర్లు, కేటరింగ్, డెకరేషన్, బ్యూటీ పార్లర్, ట్రావెల్స్, టైలర్స్, బ్యాండ్ మేళం కు గిరాకీ పెరిగింది. ఈ సీజన్‌లో సుమారు 1,500 పైగా జంటలకు వివాహాలు జరిగినట్టుగా ఓ వంచన, నిశ్చితార్థం పూర్తయిందంటే చాలు..పెండ్లి పత్రికలు అచ్చు వేయించడం మొదలు పెడుతున్నారు. ప్రత్యేకంగా పరోక్షంగా లక్షల మంది ఉపాధి లభించనుంది.

శుభ ముహూర్తాలు...

ప్రధానంగా ఈ నెలలో 18వ తేదీ నుంచి ప్రారంభమైన ముహూర్తాలు డిసెంబర్ వరకు మంచి గడియలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈ నెలలో ఆషాడం, అధిక శ్రావణ కారణంగా వివాహాది శుభకార్యాలకు రెండు నెలల పాటు బ్రేక్ పడింది. ఈ నెలలో 18,19,20,22,24,26,30,31వ తేదీల్లో మంచి రోజులు ఉన్నాయి. సెప్టెంబర్ లో 1, 2, 3, 6, 7, 8 తేదీలు, అక్టోబర్ 18, 19, 20, 21, 22, 24, 25, 27, 31 తేదీలు, నవంబర్ 1,2, 8, 9,16, 17, 18, 19,22, 23, 24, 25, 28, 29వ రోజులున్నాయి. డిసెంబరు లో 3,5,6,7,8,14,15,16,17,19,21,24,31 తేదీల్లో దివ్య ముహూర్తాలు పెండ్లిండ్లు చేసుకునేందుకు ఎక్కువమంది మొగ్గుచూపుతున్నారని పండితులు పేర్కొంటున్నారు.

విందు...పసందు..

వివాహ విందులో రకరకాల వంటకాలు.భిన్న రుచులు అందించేలాగా ప్రణాళిక రూపొందించు కుంటున్నారు. మండపం అలంకరణకు లక్షలు ఖర్చు చేస్తున్నారు.

మండపాలు బుకింగ్

యాదాద్రి భువనగిరి జిల్లా కళ్యాణ మండపాలు బిజీ బిజీగా ఉన్నాయి.ఇప్పటికే అన్ని బుకింగ్ అయినట్టు నిర్వాహకులు చెబుతున్నారు.చిన్న మండపాలకు రూ. వేలల్లో ఉంటే.. పెద్ద ఫంక్షన్హాలకు రూ.లక్షలలో గిరాకీ పలుకుతుంది. ఏసీ ఫంక్షన్ హాల్ కి ఇంకా ఎక్కువగానే తీసుకుంటున్నారు.

ఐదు నెలల పాటు ముహూర్తాలు

పెద్ది శశిధర్ శర్మ ,పురోహితుడు మర్యాల

రెండు నెలలుగా ముహూర్తాలు లేకపోవడంతో శుభకార్యాలు లేవు. ఈనెల 18 నుంచి డిసెంబర్ 31 వరకు మంచి రోజులు ఉన్నాయి. పెండ్లిండ్లతో పాటు గృహప్రవేశాలు ఇతర శుభకార్యాలకు 53 రోజులు అనువైన ముహూర్తాలు ఉన్నాయి.



పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కిషోర్ కుమార్

నవతెలంగాణ- అడ్డగూడూర్

మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత గురువారం మొదటిసారిగా మండలకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే డా.,గాదరి కిషోర్ కుమార్ కు భారీగా ఘనస్వాగతం పలికారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 76 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ పెంపు జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు,కులమతాలకతీతంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి వంటి గొప్ప పథకాలను తీసుకొచ్చారన్నారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని నూతనంగా నిర్మించిన రూ.14 లక్షలతో సీసీ రోడ్లు,12 లక్షలతో వైకుంఠధామం(స్మశాన వాటిక),గ్రామ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడోసారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపరుస్తూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడేలా కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేసుకుంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ లో చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య,వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి,జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి,పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,మార్కెట్ డైరెక్టర్ చలపతి రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ఎల్లంలా వీరస్వామి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ తీపిరెడ్డి మేఘారెడ్డి,బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చౌగోని నత్యం గౌడ్,కుకునూరు వెంకటరెడ్డి, కంచనపల్లి గ్రామ సర్పంచ్ కుకునూరు జ్యోతి విష్ణువర్ధన్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె జహంగీర్,యువజన అధ్యక్షుడు లింగాల అశోక్ గౌడ్,ఆనందాచారి,పాశం విష్ణువర్ధన్,జనార్దన్ రెడ్డి,శ్రీరాముల అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

'హలో యాదవ్... చలో హైదరాబాద్'

నవతెలంగాణ -భువనగిరిరూరల్

దేశంలో జన గణన, కుల గణన ను చేపట్టాలని ,యాదవులకు 22 ఎమ్మెల్యే సీట్లు,7 ఎమ్మెల్సీ సీట్లు, ఐదు ఎంపీ సీట్లు కేటాయించాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ కోరారు. గురువారం పట్టణ శివారులోని దీప్తి హోటల్ లో శ్రీకృష్ణ యాదవ సంగం, యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో హైదరాబాదులో రేపు జరగబోయే యాదవ యుద్ధభేరి సభకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ,ముఖ్యంగా యాదవుల కు 1978 సంవత్సరంలో ఉన్న ఎస్ఎస్ టి రిజర్వేషన్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరమైన వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్ పాల్గొన్నారు.



ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని దండు మల్కాపురం గ్రామం వద్ద శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం లో నాలుగోసారి మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాద్ నుంచి ఎమ్మెల్యే నియోజకవర్గ కేంద్రమైన మునుగోడుకు 100 కార్ల కాన్వాయ్‌తో బయల్దేరారు. ఆందోల్ మైసమ్మ దేవస్థానం వద్ద నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మంతా రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు ఎలువర్తి యాదగిరి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాసరావు,సిద్దిపేట శేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల బిఆర్ఎస్ అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.